
వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
VOICE OF PRAJALU
తెలుగు దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
ఆదివారం, ఫిబ్రవరి 15, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఐఎస్ఎస్‌కు నలుగురు వ్యోమగాముల పయనం

కేప్ కెనావెరాల్ : వైద్యపరమైన అత్యవసర కారణాల వల్ల నలుగురు వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి అర్థాంతరంగా భూమికి తిరిగొచ్చిన నేపథ్యంలో వారి స్థానాన్ని భర్తీ చేయడానికి తాజాగా మరో బృందం రోదసిలోకి పయనమైంది. స్పేస్ఎక్స్‌కు చెందిన రాకెట్ ద్వారా వారు రోదసిలోకి బయల్దేరారు.





## ఎవరొచ్చినా కాదనకుండా పార్టీలో చేర్చుకోవాలి

- ఏమాత్రం అవకాశమున్నా వదలొద్దు
- కొత్తగూడెం సీపీఐకి.. బైంసా మజ్లీసుకు ఇద్దాం
- మంత్రులు బాగా పనిచేశారు.. భేష్
- పురపాలక సంఘాలను దేశంలోనే
- ఆదర్శంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపడదాం
- ఇదే ఊపుతో పరిషత్ సంగ్రామంలో గెలుద్దాం
- త్వరలోనే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు!
- మంత్రులతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో

# కష్టాల బండిని గాడిన పెట్టడమే లక్ష్యం

- భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్
- సంక్షేమాన్ని కొనసాగిస్తూ అభివృద్ధి
- మూలధన వ్యయం పెంచుతూ ప్రగతి
- రెవెన్యూ లోటు కట్టడిపైనా దృష్టి.. జీఎస్‌డీపీలో అప్పుల వాటాపై నియంత్రణ
- 3,32,205 కోట్లతో రాష్ట్ర బడ్జెట్.. 2025-26 కంటే 10 వేల కోట్లే పెంపు
- కేంద్ర నిధులపై వాస్తవిక అంచనా.. రెవెన్యూ వ్యయం రూ.2,56,142 కోట్లు
- అందులో సంక్షేమ వ్యయం వాటాయే 23 శాతం



అమరావతి :కేంద్రం నుంచి ఆగిన రెవెన్యూ లోటు భర్తీ నిధులు, ఇతర గ్రాంట్లలో కోత ఒకవైపు! అనుకున్నంతగా పెరగని సొంత ఆదాయం మరో వైపు! ఈ పరిస్థితుల మధ్యే... వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని కొంత వాస్తవిక అంచనాలతో 2026-27 బడ్జెట్‌ను రూపొందించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శనివారం రూ.3,32,205 కోట్ల అంచనాలతో అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రెవెన్యూలోటు గ్రాంటు, ఇతర గ్రాంట్ల రూపంలో కేంద్రం నుంచి వచ్చే ఆదాయం నిలిచిపోవడం, కేంద్ర పన్నుల్లో రాష్ట్రం వాటా అనుకున్నంత పెరగకపోవడంతో రాష్ట్రానికి రూ.15,000 కోట్లకుపైగా నిధులు ఆగిపోయాయి. దీంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కంటే కొత్త బడ్జెట్‌ను కేవలం రూ.10వేల కోట్లు మాత్రమే పెంచారు. ఆ లెక్కలు

- మిగతా 2వ పేజీలో

## ఆ ముగ్గురి పేర్లు పదిసార్లు చదివారు...
## అంతకుమించి బడ్జెట్‌లో ఏముంది?

- కూటమి బడ్జెట్‌లో నాయకుల పేర్లు తప్ప కేటాయింపులు లేవన్న బొత్స
- మహిళలకు సున్నా వడ్డీ పథకాన్ని రద్దు చేసి మోసం చేశారని విమర్శ
- ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణ
- రాష్ట్ర అప్పుల లెక్కలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని వ్యాఖ్య
- ఈ బడ్జెట్ ప్రజల ధైర్యాన్ని, స్థైర్యాన్ని దెబ్బతీసిందని తీవ్ర విమర్శ



2లో

## అసెంబ్లీకి ఒకే వస్త్రధారణలో వచ్చిన కూటమి మహిళా ప్రజాప్రతినిధులు..

- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో శివరాత్రి ముందస్తు సందడి
- ఒకే రకమైన వస్త్రధారణలో మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో ప్రత్యేకంగా భేటీ
- మహిళా ప్రజాప్రతినిధుల ఐక్యతను అభినందించిన పవన్
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు సంధ్యారాణి, సవిత, ఎమ్మెల్యే మాధవి



2లో




## 30 మున్సిపాలిటీలకుపైగా గెలుచుకుంటామని అనుకున్నాం కానీ

2లో

- ఎక్స్ అఫీషియో ఓట్ల నమోదు విషయమై సీఎస్‌తో మాట్లాడాం
- 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటామని అనుకున్నాం.. కొంత తగ్గింది
- హంగ్ వచ్చిన చోట కూడా మాకు అనుకూలంగా ఉంటుంది
- స్థానికంగా జరిగిన ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయి-కేటీఆర్

# ఈఎల్ఎఫ్‌పై ల్యాండైన మోదీ



### లాంఛనంగా జాతికి అంకితం

### ఈశాన్యంలో తొలి హైవేరన్‌వే గర్వించదగ్గ క్షణాలివి: ప్రధాని

గువాహటి/మోరాన్: ఈశాన్య భారతదేశంలో నిర్మితమైన తొలి హైవేరన్‌వేను ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. అస్సాంలోని దిబ్రూగఢ్ జిల్లాలో మోరాన్ సమీపంలో నేషనల్ హైవే 37పై సిద్ధం చేసిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ (ఈఎల్ఎఫ్)పై వాయుసేనకు చెందిన సీ130జె రవాణా విమానంలో ప్రధాని దిగారు. అనంతరం దాన్ని లాంఛనంగా జాతికి అంకితం చేశారు. ఈశాన్య భారతదేశానికి తొలి ఈఎల్ఎఫ్ సదుపాయం అందుబాటులోకి రావడం నిజంగా గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రాకృతిక విపత్తులు తదితర సమయాల్లో ఈ సదుపాయం ఎంతగానో ఉపయోగపడుతుందని హర్షం వెలిబుచ్చారు.

## కుట్రలు చేస్తే... మీ అందరినీ రాజకీయ సమాధి చేస్తా: బండి సంజయ్

- కరీంనగర్ మేయర్ పీఠం బీజేపీదే అన్న బండి సంజయ్
- మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటున్నాయని మండిపాటు
- ఆ రెండు పార్టీలు ఒకటే అనే విషయం కరీంనగర్ వేదికగా బయటపడుతోందని విమర్శ



2లో

## ది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది

- తాము రాజకీయ పార్టీగా మారబోతున్నట్లు తెలియగానే బీఆర్ఎస్ ట్రోలింగ్ చేసిందని ఆగ్రహం
- బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికైనా తప్పులను సరిదిద్దుకోవాలని కవిత సూచన
- వడ్డేపల్లిలో ఏఐఎఫ్‌బీ, తెలంగాణ జాగృతి కలిసి విజయం సాధించిందన్న కవిత

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
ఆదివారం, ఫిబ్రవరి 15, 2026

## అసెంబ్లీకి ఒకే వస్త్రధారణలో వచ్చిన కూటమి మహిళా ప్రజాప్రతినిధులు..

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాల వేళ అపురూప దృశ్యం ఆవిష్కృతమైంది. సభలో రాజకీయ అంశాలపై వాడివేడి చర్చలు జరుగుతున్నప్పటికీ, రేపటి మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆధ్యాత్మిక, ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కూటమి ప్రభుత్వానికి చెందిన మహిళా మంత్రులు, శాసనసభ్యులు భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తూ ఒకే రకమైన వస్త్రధారణతో సభకు హాజరై అందరి దృష్టిని ఆకర్షించారు. మహా శివరాత్రి పర్వదినం సమీపిస్తున్న సందర్భంగా, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సహా పలువురు మహిళా ప్రజాప్రతినిధులు శివతత్వానికి ప్రతీకగా నిలిచే ప్రత్యేకమైన చీరలను ధరించి అసెంబ్లీకి వచ్చారు. శాసనసభ ప్రాంగణం వారి రాకతో కళకళలాడింది. మంత్రులు గుమ్మిడి సంధ్యారాణి, ఎస్. సవితతో పాటు ఇతర మహిళా ఎమ్మెల్యేలు సైతం ఈ ప్రత్యేక డ్రెస్ కోడ్‌ను పాటించారు. ఒకే రంగు, ఒకే తరహా వస్త్రధారణతో కనిపించిన వారి ఐక్యత సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది

తమ సంస్థ రాజకీయ పార్టీగా మారబోతుందని ప్రకటించగానే బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు తమను ట్రోలింగ్ చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కానీ తమను లక్ష్యంగా చేసుకున్న వారికి ఒకటే విషయం చెబుతున్నానని, ఇది కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని హెచ్చరించారు. ఇప్పుడే తొందరపడి మాట జారవద్దని, తమపై కారుకూతలు కూయవద్దని బీఆర్ఎస్ వారిని హెచ్చరించారు. ఇప్పటికైనా మీ తప్పులను సరిదిద్దుకోవాలని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వారు ఉద్యమకారులను కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ, గతంలో 90 శాతం మున్సిపాలిటీలను గెలుచుకున్న బీఆర్ఎస్ ఈసారి 16 స్థానాలకే పరిమితమైందని కవిత గుర్తు చేశారు. ప్రజల మద్దతును ఎందుకు కోల్పోయామో బీఆర్ఎస్ ఆలోచించాలని సూచించారు. ఉత్తర తెలంగాణలో బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ పనిచేసిందని కవిత ఆరోపించారు. ఆ రెండు పార్టీల పొత్తుకు ఇది తొలి మెట్టు అన్నారు. కాంగ్రెస్ పార్టీతో మిలాఖత్ అయిన సీపీఐకి కొత్తగూడంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతివ్వడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్‌పై సాంబశివరావు చేసిన ఆరోపణలను అంగీకరిస్తున్నారా అని బీఆర్ఎస్‌ను ప్రశ్నించారు. తెలంగాణలో ప్రత్యామ్నాయం లేకపోవడం వల్లే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేశారని అన్నారు. ఆ లోటును తెలంగాణ జాగృతి భర్తీ చేస్తుందని కవిత పేర్కొన్నారు. బీజేపీ కరీంనగర్‌లో తప్ప ఎక్కడా గెలవలేదని ఎద్దేవా చేశారు. బండి సంజయ్ రూ.30 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. తమకు 17 స్థానాలు రావడమే చాలా ఎక్కువ అన్నట్లుగా కేటీఆర్ మాట్లాడటం విచిత్రమని కవిత అన్నారు.

## 30 మున్సిపాలిటీలకుపైగా గెలుచుకుంటామని అనుకున్నాం కానీ

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల వెల్లడి అనంతరం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీ అభ్యర్థుల గెలుపు, హంగ్ మున్సిపాలిటీల్లో వ్యూహాలు, ప్రతిపక్షాల పనితీరుపై ఆయన తన విశ్లేషణను పంచుకున్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సుమారు 30కి పైగా మున్సిపాలిటీలను సొంతం చేసుకుంటుందని భావించినప్పటికీ, తుది ఫలితాల్లో ఆ సంఖ్య కొంత మేర తగ్గిందని ఆయన అంగీకరించారు. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాని (హంగ్) మున్సిపాలిటీల్లో పరిస్థితి తమకు అనుకూలంగా ఉందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా చైర్మన్ పీఠాలను దక్కించుకోవడంలో కీలకమైన 'ఎక్స్ అఫీషియో' ఓట్ల నమోదు విషయంలో ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ (రాజుజ) అధికారులతో చర్చించినట్లు ఆయన వెల్లడించారు. తమ పార్టీకి ఉన్న ప్రజాప్రతినిధుల మద్దతుతో హంగ్ ఏర్పడిన చోట్ల కూడా పట్టు సాధిస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని కేటీఆర్ విమర్శించారు. "కాంగ్రెస్ పార్టీ గాలిలో మేడలు కట్టింది కానీ, క్షేత్రస్థాయిలో ప్రజలు వారికి ఆశించినన్ని మున్సిపాలిటీలు ఇవ్వలేదు" అని ఎద్దేవా చేశారు. ఇక బీజేపీ పరిస్థితిని ప్రస్తావిస్తూ.. కరీంనగర్, నిజామాబాద్ వంటి ఒకటి రెండు ప్రాంతాల్లో మినహా రాష్ట్రవ్యాప్తంగా ఆ పార్టీ ప్రభావం శూన్యమని కొట్టిపారేశారు.

## కుట్రలు చేస్తే... మీ అందరినీ రాజకీయ సమాధి చేస్తా: బండి సంజయ్

కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు ఒకటేనని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఆ మూడు పార్టీలకు ప్రేమికుల రోజు శుభాకాంక్షలు అని వ్యంగ్యంగా అన్నారు. కరీంనగర్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి ఎక్కువ స్థానాలు వచ్చినప్పటికీ... మేయర్ పీఠం దక్కించుకుంటామని కాంగ్రెస్, బీఆర్ఎస్ చెబుతున్నాయని... ఏ విధంగా దక్కించుకుంటాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రెండు పార్టీలు ఒకటే అనే విషయం కరీంనగర్ వేదికగా బయటపడుతోందని చెప్పారు. కరీంనగర్ మేయర్ పీఠం తమదేనని బండి సంజయ్ అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తే... కరీంనగర్ నుంచే యుద్ధాన్ని ప్రారంభిస్తానని హెచ్చరించారు. వారందరినీ రాజకీయ సమాధి చేస్తానని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ కార్యకర్తల శక్తి, దమ్ము మీకు తెలియదు అని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్లో బీజేపీకి కేవలం 13 సీట్లే వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇంటెలిజెన్స్ విభాగం నివేదిక ఇచ్చిందని సంజయ్ తెలిపారు. అందుకే, ఈ విజయాన్ని ఇంటెలిజెన్స్ కే అంకితమిస్తున్నామని అన్నారు. మేయర్ పదవి కోసం గుంటనక్కలన్నీ ఏకమయ్యాయని మండిపడ్డారు. బీజేపీ సింహమని, సింగిల్ గానే వస్తుందని చెప్పారు. మరోవైపు, కరీంనగర్ కార్పొరేషన్లో మొత్తం 66 డివిజన్లు ఉండగా... బీజేపీ 30 డివిజన్లలో జయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9 స్థానాలకే పరిమితమయ్యాయి. ఈ నెల 16న కార్పొరేటర్ల ప్రమాణస్వీకారం ఉంటుంది.

# ఎవరొచ్చినా కాదనకుండా పార్టీలో చేర్చుకోవాలి

హైదరాబాద్, :రాష్ట్రంలో హంగ్ ఫలితాలు వచ్చిన మునిసిపాలిటీలు, కార్పొరేషన్లను 'చే'జిక్కించుకోవాలని.. కాంగ్రెస్‌కు సాఫీగా అధికారం దక్కేలా చూడాలని మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఏమాత్రం అవకాశమున్నా వదులుకోవద్దని.. పార్టీపై అభిమానంతో ఎవరొచ్చినా కాదనకుండా చేర్చుకోవాలని సూచించారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో మజ్లిస్ తోడు అవసరమైన నేపథ్యంలో కాంగ్రెస్‌కు మేయర్, మజ్లిస్ కు డిప్యూటీ మేయర్ పదవులు దక్కేలా చూసుకోవాలని చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్, బోధన్, జగిత్యాల, జహీరాబాద్‌లో మజ్లిస్ సహకారం తీసుకుని, భైంసా మునిసిపాలిటీని మజ్లిస్ కు ఇద్దామని నిర్దేశించారు. మునిసిపల్ ఎన్నికల ఫలితాలపై శనివారం హైదరాబాద్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో మంత్రులతో సీఎం సమావేశమయ్యారు. భేటీకి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, వివేక్ వెంకటస్వామి, మహ్మద్ అజారుద్దీన్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ చిన్నారెడ్డి హాజరవగా, వర్చువల్ విధానంలో మంత్రులు ఉత్తమ్, తుమ్మల, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హంగ్ ఫలితాలు వచ్చిన మునిసిపాలిటీలపై చర్చించారు. హంగ్ ఫలితాలు వచ్చిన మునిసిపాలిటీలు, కార్పొరేషన్లను దక్కించుకునే బాధ్యతలను మంత్రులు, నేతలకు సీఎం అప్పగించారు.



నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక ప్రక్రియ బాధ్యతను మంత్రి ఉత్తమ్, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్‌కు, జగిత్యాల మున్సిపాలిటీ బాధ్యతలు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు, కరీంనగర్ కార్పొరేషన్ బాధ్యతలు మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లకు, జహీరాబాద్ బాధ్యతలు మంత్రి దామోదర రాజనర్సింహకు, బోధన్ బాధ్యతలు సలహాదారు సుదర్శన్‌రెడ్డికి అప్పగించారు.

మిగతా చోట్ల కూడా పరస్పర సహకారంతో ముందుకెళ్లాలని సూచించారు. పార్టీలో చేరేవారిని ఆహ్వానించాలని.. కాంగ్రెస్ పార్టీపై అభిమానంతో వచ్చేవారిని కాదనకుండా చేర్చుకోవాలని సీఎం నిర్దేశించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో స్వతంత్రులు, ఇతరుల మద్దతు లభిస్తే పీఠం దక్కించుకునేందుకు ప్రయత్నించాలని, ఏ మాత్రం అవకాశమున్నా వదులుకోవద్దని మంత్రులకు సీఎం సూచించారు.దకొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఐ గణనీయ సంఖ్యలో సీట్లు సాధించిన నేపథ్యంలో ఆ పార్టీకే మేయర్ పదవి దక్కేలా సహకారం అందించాలని సీఎం సూచించారు. జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో సీపీఐతో అవగాహన ఉందని, వాస్తవానికి పురపాలక ఎన్నికలకు ముందే సీపీఐతో పొత్తు కుదుర్చుకోవాల్సి ఉన్నా స్థానిక పరిస్థితులతో సాధ్యం కాలేదని గుర్తు చేశారు. సీపీఐతో చర్చలు జరిపే బాధ్యతను ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రి పొంగులేటి, ఏఐసీసీ కార్యదర్శి వంశీకి అప్పగించారు.

**ఇదే ఊపుతో పరిషత్ ఎన్నికలకు..**

రానున్న జిల్లా, మండల ప్రజాపరిషత్ ఎన్నికల్లో ఇదే ఊపుతో ముందుకు వెళ్లాలని మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వీలుందని.. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల స్ఫూర్తితో విజయం సాధించేలా వ్యూహాలు అమలు చేయాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారని మంత్రులను సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. అంతా కలసికట్టుగా పనిచేయడం వల్లే మంచి ఫలితాలు సాధించామన్నారు.

## ఆ ముగ్గురి పేర్లు పదిసార్లు చదివారు... అంతకుమించి బడ్జెట్‌లో ఏముంది?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై శాసనమండలి మీడియా పాయింట్ వద్ద ప్రతిపక్ష నేత, వైసీపీ సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆత్మస్తుతి... పరనింద అన్నట్టు బడ్జెట్ ప్రసంగం సాగిందని విమర్శించారు. ఇది అంకెల గారడీతో కూడిన పసలేని బడ్జెట్ అని, ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ పేర్లను పదిసార్లు ప్రస్తావించడం తప్ప ప్రజలకు మేలు చేసే అంశాలు ఏవీ లేవని ఆయన దుయ్యబట్టారు. ఈ బడ్జెట్ ప్రజల్లో ఉన్న కొద్దిపాటి ధైర్యాన్ని, స్థైర్యాన్ని కూడా దెబ్బతీసిందని, ఇది మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. బడ్జెట్‌పై జరిగిన చర్చలో బొత్స మాట్లాడుతూ, ప్రతి రంగంలోనూ ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని ఆరోపించారు. మహిళా సాధికారతపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని బొత్స తీవ్రంగా తప్పుపట్టారు. ప్రతి ఇంట్లో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తయారు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. "గతంలో డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసి, వారిలో పారిశ్రామిక స్ఫూర్తిని నింపడానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పావలా వడ్డీ పథకాన్ని తెచ్చారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు సున్నా వడ్డీని అమలు చేశాయి. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్కరోజు కూడా ఆలస్యం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే సున్నా వడ్డీ డబ్బులు జమ అయ్యేవి. కానీ ఈ ప్రభుత్వం వచ్చి 19 నెలలైనా ఆ సున్నా వడ్డీ పథకం ఏమైందో తెలియదు. బడ్జెట్‌లో దానికి కేటాయింపులు లేవు. ఎలాంటి ఆర్థిక చేయూత లేకుండా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎలా మారుస్తారో చంద్రబాబు చెప్పాలి. ఇది మహిళలను మోసం చేయడం కాదా?" అని బొత్స ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ పథకం (బీ=జు+రా) నిధుల కేటాయింపులోనూ ప్రభుత్వం కోత పెట్టిందని బొత్స ఆరోపించారు. "గతంలో ఉపాధి హామీ పథకం కింద 100 శాతం నిధులను కేంద్రమే భరించేది. ఇప్పుడు కేంద్రం నిబంధనలు మార్చి మెటీరియల్, లేబర్ కాంపోనెంట్లలో 40 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పింది. గత ప్రభుత్వాల హయాంలో ఏటా సగటున రూ. 5,000 కోట్లు ఈ పథకం కింద ఖర్చు చేసేవారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్రం కనీసం రూ. 2,000 కోట్లు కేటాయించాలి. కానీ బడ్జెట్‌లో కేవలం రూ. 500 కోట్లు మాత్రమే చూపించారు. మిగిలిన బ్యాలెన్స్ సంగతేంటి? అంటే ఈ పథకాన్ని కూడా నీరుగార్చబోతున్నారా?" అని ఆయన నిలదీశారు. రాష్ట్ర అప్పుల విషయంలోనూ ప్రభుత్వం వాస్తవాలను వక్రీకరిస్తోందని బొత్స ఆరోపించారు. రాష్ట్ర విభజన నుంచి వారసత్వంగా రూ. 9.46 లక్షల కోట్ల అప్పులు వచ్చాయని చెప్పడం సత్యదూరమని అన్నారు. "మా ఐదేళ్ల పాలనలో కార్పొరేషన్లతో కలిపి మేం చేసిన అప్పు కేవలం రూ. 3 లక్షల కోట్లు మాత్రమే.

## ఈఎల్ఎఫ్‌పై ల్యాండైన మోదీ


(మొదటి పేజీ తరువాయి)

అబ్బురపరిచిన ఏరియల్ షో మోదీ ఒక రోజు పర్యటన నిమిత్తం శనివారం అస్సాం చేరుకున్నారు. ఉదయం ఢిల్లీ నుంచి ఆయన చబువా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌కు చేరుకున్నారు. గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్, ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి.సింగ్, రాష్ట్ర మంత్రులు తదితరులు ప్రధానికి స్వాగతం పలికారు. అనంతరం సీ130జె హెర్క్యులస్ విమానంలో ఆయన ఈఎల్ఎఫ్‌కు చేరుకున్నారు. రన్‌వేపై దిగాక సమీపంలో సిద్ధం చేసిన వేదికకు చేరుకున్నారు. అనంతరం ఈఎల్ఎఫ్‌పై వాయుసేన నిర్వహించిన ప్రత్యేక ఏరియల్ షోను వీక్షించారు. 20 నిమిషాలకు పైగా సాగిన ఈ షో ఆహూతులకు కనువిందు చేసింది. యుద్ధ విమానాలు, రవాణా విమానాలు, హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పైలట్లు ఈఎల్ఎఫ్‌పై కచ్చితత్వంతో ల్యాండింగ్, టేకాఫ్‌తో పాటు పలు విన్యాసాలు నిర్వహించారు. స్థానికులు భారీ సంఖ్యలో వాటిని వీక్షించారు. తొలుత సుఖోయ్ 30 ఎంకేఐ, దాని వెనకే రఫేల్ ఈఎల్ఎఫ్ నుంచి టేకాఫ్ అయ్యాయి. తర్వాత ఏఎన్32 హెలికాప్టర్ టచ్ అండ్ గో విన్యాసాలు ప్రదర్శించింది. తర్వాత మూడేసి చొప్పున తొలుత సుఖోయ్, తర్వాత రఫేల్ యుద్ధ విమానాలు ప్రత్యేక విన్యాసాలతో అలరించాయి. విపత్తుల వేళ చేపట్టే సహాయక చర్యల సన్నద్ధతను ప్రత్యేకంగా తయారు చేసిన అధునాతన దేశీయ హెలికాప్టర్లు (ఏఎల్‌హెచ్) కళ్లకు కట్టాయి. అనంతరం ప్రధాని గువాహటి చేరుకున్నారు. అస్సాంలోని దిబ్రూగఢ్ జిల్లాలో నిర్మించిన ఈఎల్ఎఫ్ వ్యూహాత్మకంగా ఎన్నోవిధాలుగా అత్యంత కీలకమైనది. ఈ ఈఎల్ఎఫ్ చైనాకు 300 కి.మీ., మయన్మార్‌కు కేవలం 200 కి.మీ. దూరంలో ఉంటుంది. 4.2 కి.మీ. పొడవైన ఈ హైవేరన్‌వేను రూ.100 కోట్ల వ్యయంతో నిర్మించారు. సైనిక, పౌర అవసరాలు రెండింటికీ పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా వాయుసేన సహకారంతో దీన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. పొరుగు దేశాలతో ఘర్షణల వేళ ప్రత్యర్థులు సమీపంలోని వైమానిక స్థావరాలపై దాడులు చేస్తే బలగాల తరలింపు తదితరాలకు తక్షణ సదుపాయంగా ఈఎల్ఎఫ్ కీలకపాత్ర పోషిస్తుంది. విపత్తులు, ఎమర్జెన్సీ సమయాల్లో దిబ్రూగఢ్ విమానాశ్రయానికి ప్రత్యామ్నాయంగా కూడా పని చేస్తుంది. దిబ్రూగఢ్‌మోరాన్ జాతీయ రహదారి37పై నిర్మించిన ఈఎల్ఎఫ్‌పై అన్నిరకాల యుద్ధ, రవాణా విమానాలనూ సులువుగా దించవచ్చు. రఫేల్, సుఖోయ్‌తో పాటు పలు భారీ రవాణా విమానాలు కూడా దీనిపై విజయవంతంగా ట్రయల్ రన్స్ నిర్వహించాయి.

# కష్టాల బండిని గాడిన పెట్టడమే లక్ష్యం

పరిశీలిస్తే... పెరుగుతున్న రెవెన్యూ లోటు కట్టడి చేయడంపై దృష్టి సారించినట్లు అర్థమవుతోంది. అప్పులు తగ్గిస్తూ, మూలధన వ్యయం పెంచుతూ, సంక్షేమాన్ని సాగిస్తూనే అభివృద్ధి దిశగా కదిలేలా చర్యలు చేపట్టారు. కేవలం ఒక ఆర్థిక సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకుని కాకుండా... రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సుదీర్ఘ లక్ష్యాల సాధనకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించినట్లు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పలుమార్లు ఉద్ఘాటించడం గమనార్హం. జీఎస్‌డీపీలో రాష్ట్ర పబ్లిక్ డెట్ 36 శాతం... అంటే రూ.7,11,094 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఇది 2025-26తో పోల్చితే 75వేల కోట్లు అధికం. జీఎస్డీపీలో పబ్లిక్ డెట్ వాటా 36 శాతం యథాతథంగా ఉండటం ఇందులో సానుకూల అంశం. ఇక... అభివృద్ధికి, ఆస్తుల కల్పనకు సంకేతమైన మూలధన వ్యయాన్ని కూడా బాగా పెంచారు. బడ్జెట్‌లో ఇందుకు రూ.53,915 కోట్లు కేటాయించారు. మొత్తం ఖర్చులో ఇది 16 శాతం. 2024-25లో 8 శాతం, 2025-26లో 13 శాతం ఉన్న మూలధన వ్యయం ఈసారి 16 శాతానికి చేరడం విశేషం. దీనినే రూపాయల్లో చూస్తే... రాబోయే బడ్జెట్‌లో మూలధన వ్యయాన్ని రూ.53,915 కోట్లుగా అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.34,498 కోట్లు ఉంటుందని భావిస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.21,172 కోట్లను మూలధనం కోసం ఖర్చు చేశారు.

కేంద్ర పన్నుల్లో రాష్ట్రానికి రూ.64,362 కోట్లు వస్తాయని అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనాల ప్రకారం రూ.56,741 కోట్లు వస్తాయని అంచనా. గత ఆర్థిక సంవత్సరంలో రూ.52,080 కోట్లు వచ్చాయి.దపన్నేతర ఆదాయం రూ.11,474 కోట్లుగా అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.14,324 కోట్లుగా పేర్కొన్నారు. అంటే... కొంత వాస్తవికంగా ఆలోచించి అంచనాలు తగ్గించారన్న మాట. కానీ, గత ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.5972 కోట్లు మాత్రమే వచ్చింది. సొంత పన్నుల ఆదాయం 2026-27లో రూ.1,25,846 కోట్లు వస్తుందని అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనాల ప్రకారం రూ.98,025 కోట్లు వస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.89,435 కోట్లు వచ్చింది. బడ్జెట్లో అంచనా వేసిన మొత్తం ఆదాయంలో పన్ను ఆదాయం



54 శాతం, పన్నేతర ఆదాయం 5 శాతం, గ్రాంట్లు 14 శాతం, కేంద్ర పన్నుల్లో వాటాగా 27 శాతంగా చూపించారు. రాబోయే ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో అప్పులను రూ.98,065 కోట్లుగా అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అప్పులు రూ.1,03,631 కోట్లకు చేరుతాయని చూపించారు. 2026-27లో అంచనా వేసిన అప్పుల్లో ఆర్‌బీఐ నుంచి 78 శాతం, కేంద్రం నుంచి తీసుకునే రుణాల ద్వారా 19 శాతం, ఇతర రుణాలు 2 శాతం, డిపాజిట్లు, ట్రాన్సాక్షన్ నెట్ రూపంలో ఒక శాతం అప్పులు వస్తాయి. 2026-27లో రెవెన్యూ వ్యయాన్ని రూ.2,56,143 కోట్లుగా అంచనా వేశారు. ప్రస్తుత (2025-26) ఆర్థిక సంవత్సరంలో రూ.2,38,022 కోట్లు ఉంటుందని భావిస్తున్నారు.

# రిజర్వేషన్లలో మోసం చేసినా... మున్సిపల్ ఎన్నికల్లో

# బీసీ అభ్యర్థుల ఘన విజయం

## బీసీల విజయం ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 14: జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లుపై రాజకీయ పార్టీల వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి వివిధ బీసీ సంఘాల నాయకులు మహిళా నాయకులు పాల్గొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గుజ్జ సత్యం మాట్లాడుతూ, "బీసీ రిజర్వేషన్ బిల్లును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకొని, అమలు విషయంలో మాత్రం అన్ని పార్టీలు బీసీలను మోసం చేశాయి. ఎన్నో హామీలు ఇచ్చినా, అసలు బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు" అని మండిపడ్డారు.

తాజా మున్సిపల్ ఎన్నికల్లో 116 మున్సిపాలిటీలు, 10 కార్పొరేషన్లలో మొత్తం 2900 కు పైగా ఎన్నికలు జరిగిన వార్డుల్లో మెజారిటీ బీసీ అభ్యర్థులు విజయాలు సాధించడం గమనార్హం. ఇందులో ఎక్కువ భాగం జనరల్ సీట్లలోనే వచ్చాయి, ఇది బీసీల ఐక్యతకు నిదర్శనం" అని అన్నారు. ఈ ఎన్నికల్లో బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గా చూసే రోజులు పోయాయి. ఇకపై మా హక్కులను విస్మరిస్తే ప్రజాస్వామ్య మార్గంలో మరిన్ని తీర్పులు ఇస్తాం" అని గుజ్జ సత్యం హెచ్చరించారు. "రిజర్వేషన్ బిల్లుపై అన్ని రాజకీయ పార్టీలు ఒకే తాటిపై నడుస్తూ బీసీలను మోసం చేశాయి. కానీ మున్సిపల్ ఎన్నికల్లో బీసీ ఓటర్లు ఐక్యంగా నిలబడి, తమ వర్గానికి చెందిన అభ్యర్థులను గెలిపించడం చారిత్రాత్మకం"




అని అన్నారు. గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ బీసీ అభ్యర్థులు జనరల్ సీట్లలో 43 శాతం సాధించారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో 53 శాతం విజయాలు సాధించడం చారిత్రకం. అన్ని పార్టీలు ఒకే తాటిపై నడుస్తూ మమ్మల్ని మోసం చేశాయి, కానీ బీసీ ఓటర్లు ఐక్యంగా నిలబడి తమ వర్గానికి చెందినవారిని గెలిపించారు" అని అన్నారు. బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్రు కుమార స్వామి మాట్లాడుతూ, "బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వకుండా, కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే ఉపయోగించుకోవాలని చూసే రాజకీయ పార్టీలకు ఈ ఎన్నికల ఫలితాలు గట్టి బుద్ధి చెప్పాయి" అన్నారు. "బీసీల ఐక్యతే ఈ విజయానికి మూలం. ఇకపై బీసీల హక్కుల కోసం మరింత సంఘటితంగా పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. బీసీ జేఏసీ కన్వీనర్ రాజునేత మాట్లాడుతూ.. "బీసీల ఓటు శక్తి ఎంత ప్రభావవంతమో ఈ ఎన్నికలు రుజువు చేశాయి. ఇకపై బీసీల హక్కులను విస్మరించే రాజకీయాలకు బీసీ సమాజం గట్టి సమాధానం ఇస్తుంది" అని హెచ్చరించారు. ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ "ఈరోజు వచ్చిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 53% పైగా బీసీ అభ్యర్థులు విజయం సాధించడం సాధారణ విషయం కాదు. ఇది బీసీ సమాజం ఇచ్చిన రాజకీయ తీర్పు. రిజర్వేషన్ లేకపోయినా, బీసీలు తమ శక్తిని ప్రజాస్వామ్య మార్గంలో నిరూపించుకున్నారు" అని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు, మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, బీసీల రాజకీయ, సామాజిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమం మరింత ఉధృతం చేయాలని సమావేశానికి హాజరైన బీసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి, రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్, బీసీ జేఏసీ కన్వీనర్ రాజునేత, మనోజ్ కుమార్, జోగు నరసింహ పాల్గొన్నారు.



# డాక్టర్ గణేష్ గౌటేకు ఘన సత్కారం

అనంతపురం, ఫిబ్రవరి 14: శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే కు అనంతపురం లో ఘన సత్కారం లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ పి. అబ్దుల్ రహ్మాన్ ని మర్యాదపూర్వకంగా డాక్టర్ గణేష్ గౌటే కలిసి అభినందించారు. శివసేన పార్టీ బలోపేతం కోసం రాబోయే రోజుల్లో పార్టీ తీసుకోవలసిన విధి విధానాల కోసం కొన్ని సలహాలు సూచనలు చేయడం జరిగింది. డాక్టర్ పి. అబ్దుల్ రహ్మాన్ నేషనల్ కన్స్యూమర్ రైట్ కమిషన్ అడ్వైజరీ బోర్డు చైర్మన్, ఎక్స్ సెన్సార్ బోర్డ్ అడ్వైజర్ రాజకీయంగా చాలా అనుభవం ఉన్నటువంటి వ్యక్తి. వారి సూచనలు పార్టీ కోసం కోరడం జరిగిందని గణేష్ తెలిపారు. కార్యక్రమంలో హబీబ్ పఠాన్, ఫారూఖ్ పఠాన్, శ్రీనివాసులు, పవన్, డాక్టర్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో జరిగిన స్మార్ట్ జీనియస్ గ్లోబల్ లెవల్ కాంపిటీషన్ కార్యక్రమం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి




ప్రపంచం నలుమూలల నుంచి 10 వేల మందికి పైగా విద్యార్థులు ఈ వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించడం సంతోషంగా ఉంది. యువ మేధావులకు సరైన వేదికను అందించడం చాలా గొప్ప విషయం. ఈ తరహా పోటీలు విద్యార్థుల్లో గణిత సామర్థ్యం, నైపుణ్యాన్ని పరిశీలించడానికి మాత్రమే కాకుండా, వారిలో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయి. భవిష్యత్తులో భారతదేశ గౌరవాన్ని పెంపొందించే అద్భుతమైన టెక్నాలజీలు, అంతర్జాతీయ స్థాయి ఎంటర్ ప్రైజెస్ స్థాపిస్తాంచాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఏ రంగాన్ని ఎంచుకున్నా కూడా స్పష్టమైన అవగాహనతో, విశ్లేషించుకుని, సమస్యలను దూరదృష్టితో పరిష్కరించేలా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను. ఇవాళ మానసికంగా ఎంత బలంగా ఉంటే భవిష్యత్తులో అంత గొప్ప స్థాయికి చేరుకుంటారు. 5 నిమిషాల్లో 35 నుంచి 70 గణితంలో ఉండే సమస్యలను విద్యార్థులు పరిష్కరిస్తున్నారని తెలిసి ఆశ్చర్య పోయాను. ప్రస్తుతం దేశ అభివృద్ధిలో సైన్స్, టెక్నాలజీ, డేటా, ఇన్నొవేషన్, మ్యాథమెటికల్ థింకింగ్ కీలక పాత్ర పోషిస్తున్నాయి. అంతేకాకుండా మానవ మనుగడకు పునాదిలా మారాయి. అబ్దుల్ కలాం గణితంపై ఉన్న ఆసక్తి, క్రమశిక్షణ, ఉన్నత లక్ష్య సాధనపై చేసిన మార్గదర్శకత స్ఫూర్తితో ఈ అవార్డులు ఇవ్వడం గర్వకారణంగా భావిస్తున్నాను. గణితం అధ్యయనం ఉన్నతమైన ఆలోచనను పెంపొందించి, మనస్సును దృఢపరుస్తుందని అబ్దుల్ కలాం ఉపాధ్యాయుడి నుంచి నేర్చుకున్నానని ఆయన ఆత్మ కథలో పేర్కొన్నారు.

# చిన్న పత్రికలపై చిన్న చూపు తగదు

### ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి

### టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్

### 17న"ఛలో సమాచార భవన్"కు పిలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 14: కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు ఎంప్యానల్‌మెంట్ తో సంబంధం లేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన "ఛలో సమాచార భవన్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాల కమిషనర్ కార్యాలయం(సమాచారభవన్) ఎదుట జరిగే జర్నలిస్టుల నిరసన కార్యక్రమంలో వివిధ పత్రికల నిర్వహకులు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు, చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలంగాణ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు :ఎంపీ వద్దిరాజు



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.మహాశివరాత్రి పరమ శివుడికి ఇష్టమైన రోజు అని, ఈ పండుగ నాడు భక్తజనకోటి చేసే పూజలు, భజనలు, శివనామ స్మరణలతో శివాలయాలు మార్మోగుతాయని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులు లింగాభిషేకం, శివపంచాక్షరీ,అభిషేకాలు జరిపిస్తుంటారని, ఉపవాసాలు ఉంటూ జాగరణ చేస్తారన్నారు. చీకట్లు తొలగించి వెలుగులు నింపే పర్వదినంగా శివయ్య అనుగ్రహం పొందేందుకు భక్తులు ఈ పండుగను జరుపుకుంటారని ఎంపీ రవిచంద్ర వివరించారు. రాష్ట్ర ప్రజలు పాడి పంటలు,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దీవించాల్సిందిగా భోళాశంకరుడిని ఎంపీ వద్దిరాజు ప్రార్థించారు.

## అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌ను ఆదరించి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు

### మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన ఏ.ఐ.ఎఫ్.బి అభ్యర్థులకు అభినందనలు

### ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జావేద్ లతీఫ్



హైదరాబాద్, ఫిబ్రవరి 14: తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ ఎన్నికల్లో అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ను ఆదరించి గెలిపించిన రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపుతూ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జావేద్ లతీఫ్ విజయం సాధించిన ఏ.ఐ.ఎఫ్.బి కౌన్సిలర్, కార్పొరేటర్ అభ్యర్థులతోపాటు అన్ని పార్టీల అభ్యర్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని మున్సిపల్ పాలనలో భాగమవుతున్న ఏ.ఐ.ఎఫ్.బి అభ్యర్థులకు ఇది గొప్ప బాధ్యత అని గుర్తు చేసారు. నేత సుభాష్ చంద్ర బోస్ ఆశయాలకు అనుగుణంగా సామజిక బాధ్యతలో భాగంగా గెలిచిన ఏ.ఐ.ఎఫ్.బి అభ్యర్థులు తమ తమ మున్సిపాలిటీలలో, కార్పొరేషన్ లలో పరిశుభ్రమైన తాగునీటి, భూగర్భ డ్రైనేజీ, మరుగుదొడ్ల నిర్మాణం, వ్యర్థ నిర్వహణ, కాలుష్య నియంత్రణ, వీధి దీపాలు, పేదలకు గృహాలు కేటాయింపు వంటి స్థానిక సమస్యల పరిష్కారంపై ద్రుష్టి పెట్టి ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన తెలంగాణను నిర్మించడానికి కృషి చేయాలనీ కోరారు. స్వచ్ఛ భారత్ అభియాన్ లో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలుపవలసిన బాధ్యత మనందరిపై ఉందని జావేద్ లతీఫ్ అన్నారు.

## నైపుణ్యాన్ని పెంచుకుంటేనే భవిష్యత్తు

### ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 14: అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి సూచించారు. అవంతి విద్యా సంస్థల చైర్మన్ ఎం. శ్రీనివాస్ రావు అధ్యక్షతన శనివారం కాచిగూడ లోని మ్యాడం అంజయ్య హాల్ లో 'హెచ్ఆర్ కాంక్లేవ్ -2026' పేరుతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మనచుట్టూ ఉన్నవారితో కాకుండా ప్రపంచంతో పోటీపడే విజ్ఞానాన్ని సంపాదించాలని, అప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశంగా కాకుండా అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని, 2047 సంవత్సరం వరకు 30 ట్రిలియన్ డాలర్ ఎకానమి సాధించాలని ప్రధాని మోదీ చెప్పారని, ఆ దిశగా నేటి యువత కృషి చేయాలని సూచించారు. ప్రపంచానికి మానవ వనరులు అందించే దిశగా భారత దేశం అభివృద్ధిని సాధించాలన్నారు. విద్యా వ్యవస్థలో ఉన్న సమస్యలను అధిగమించి ముందుకు వెళ్ళాలని అన్నారు. ఎఐ టెక్నాలజీకి చాలా ప్రాధాన్యత ఉందని, మనల్ని టెక్నాలజీ కంట్రోల్ చేయకుండా మనమే టెక్నాలజీని కంట్రోల్ చేసే స్థాయిలో ఉండాలని సూచించారు. ప్రతిభావంతులకు అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో అవంతి కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ యం.ప్రియాంక, టెక్ మహీంద్ర ఇండియా గ్రోత్ హెడ్ చల్లా వివేకానంద, ఇన్ఫోసిస్ టెక్నికల్ స్పీకర్ డాక్టర్ సర్వేపల్లి కళ్యాణ్, హెచ్డిఎఫ్సి రీజినల్ మేనేజర్ రామ్కిషోర్, విప్రో టాలెంట్ అక్వజేషన్ అసోసియేట్ డైరెక్టర్ సేపురి నరేష్. అంతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. అప్పారావు, హెచ్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ వై. జయప్రద, వైస్ ప్రెసిడెంట్ ఎంవిఎస్ఎస్ నందేష్, డాక్టర్ రాకేష్, హెచ్ఆర్ ఆలీమొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.




## గో రక్షణే హిందువుల కర్తవ్యం

### గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 14: ముక్కోటి దేవతల ప్రతి రూపమైన గోవులను రక్షించడమే హిందువుల ప్రధాన కర్తవ్యమని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్, తెలంగాణ గోశాల ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం శ్రీరామచంద్ర డోంగ్రేజీ మహారాజ్ గోశాలలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వాలు, అధికారులు పూర్తిగా విఫమవుతున్నారని అన్నారు. హిందువుల ఆరాధ్య దైవం గోమాతను రక్షించుకోవాల్సిన అవసరం అందరిపైన ఉందని అన్నారు. గోరక్షా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పశువులకు ఉచితంగా మందులు, పశుదాణాను అందజేశారు. కార్యక్రమంలో ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ డాక్టర్ గుణీంద్ర బోరా, డాక్టర్ రాజు గౌరు, పారావెట జంగిలి ప్రశాంత్, శ్రీకాంత్, లయన్స ఇంటర్నేషనల్ యానిమల్ వెల్ఫేర్ జిల్లా చైర్మన్ ప్రేమ్ చంద్ మునోత్, జస్మత్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణ నగర్-ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి14(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డివిజన్ పరిధిలోని కృష్ణ నగర్ మరియు ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా బషీర్ మరియు సజీద్ ఎనికైనా సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను మరియు కమిటీ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కఖరించారు అలాగే కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు సమగ్ర అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.



## మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పలు ఆహ్వానాలను మరియు వివిధ సమస్యలపై వినతి పత్రాలను అందజేసిన నాయకులు, ప్రజలు

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లోని నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, ప్రజలు పలు ఆహ్వానాలను అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలను స్వీకరించారు అనంతరం వారు శాలువాతో సన్మానించారు, అదేవిధంగా వివిధ సమస్యలను తెలపడానికి వచ్చిన వివిధ కాలనీ వాసులు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాలు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు, వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అన్నివిధాలుగా అండగా ఉంటా

### - బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి14(వాయిస్ టుడే ): ఎముకమజ్జ మార్పిడి చికిత్స (బోన్ మా్రౌ ట్రాన్సప్లాంటేషన్ ) పొందుతున్న రాజీవ్ గాంధీ నగర్, బాచుపల్లి నివాసి శ్రీ బి. ఆనంద్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 3.25 లక్షల ఎల్ఓసి చెక్కును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం ఎదురు చూసేవారు ఎల్ఓసి విధానాన్ని దరఖాస్తు చేసుకొని చికిత్స పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు సతీష్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్ర రావు, సుజాత, శెనిగల ప్రమీల యాదవ్, పార్టీ నాయకులు సాంబశివ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, దుండిగల్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## ఎగ్జిబిషన్‌లో ద్వారకా టెంపుల్ సెట్

నాంపల్లి : ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే): భారత ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఆధునిక సాంకేతికతతో భవిష్యత్తు తరాలకు తెలిసేలా కృషి చేస్తున్న జై ద్వారక క్యాంపెయిన్ వ్యవస్థాపకులు రవింద్రజిత్‌కు రెండు ప్రపంచ రికార్డులు దక్కాయి. శ్రీకృష్ణుడు పాలించిన ద్వారక నగర చరిత్రను ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏ.ఆర్) మొబైల్ మూవీ థియేటర్ , సిరీస్ ద్వారా ప్రజలకు చేరువ చేసిన రవింద్రజిత్ కు ఇండియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ మెడల్స్ అందజేశారు. హైదరాబాద్ నాంపల్లి నుమాయిష్‌లో ఏర్పాటు చేసిన సముద్ర ద్వారకా టెంపుల్ సెట్ స్టాల్ లో వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు ఈ అవార్డ్స్ ను రవింద్రజిత్ బృందానికి బహుకరించారు. జై ద్వారక క్యాంపెన్ ద్వారా పురాణ ప్రఖ్యాతి గాంచిన సముద్ర ద్వారక వారసత్వాన్ని ఆధునిక డిజిటల్ కథల రూపంలో ప్రపంచానికి పరిచయం చేస్తున్నామని రవింద్రజిత్ తెలిపారు. ముక్యంగా యువతలో భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, ఆధ్యాత్మిక విలువలు ద్వారక నగర సముద్ర చరిత్రపై అవగాహన పెంపొందించడమే తమ లక్ష్యమని అన్నారు. పురాతన జ్ఞానాన్ని ఆధునిక తరాలకు చేరవేయడమే తమ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.

# బంజారాల అస్తిత్వంపై దెబ్బ

## సేవాలాల్ విగ్రహం మదిమడుగులో వద్దు.. హైదరాబాద్ నడిబొడ్డునే కావాలి!

### సునీత బాలాజీ రాథోడ్, సామాజిక కార్యకర్త డిమాండ్

హైదరాబాద్ (వాయిస్ టుడే) : బంజారాల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి విగ్రహాన్ని నెలకొల్పాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నిర్ణయం అభినందనీయమే అయినప్పటికీ, ఆ విగ్రహాన్ని నాగర్ కర్నూల్ జిల్లాలోని మదిమడుగు అటవీ ప్రాంతంలో ప్రతిష్ఠించాలనే నిర్ణయంపై సామాజిక కార్యకర్త సునీత బాలాజీ రాథోడ్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంజారాల చరిత్రతో విడదీయలేని బంధం ఉన్న హైదరాబాద్, బంజారా హిల్స్ ప్రాంతంలో నడిబొడ్డునే ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని ఆమె డిమాండ్ చేశారు.




హైదరాబాద్ నగర నిర్మాణంలో బంజారాల పాత్ర శతాబ్దాల కాలం నాటిది, నిజాం నవాబుల కాలంలోనే ధాన్యం మరియు నిత్యావసర వస్తువుల రవాణాలో కీలక పాత్ర పోషించిన బంజారాల సేవలను గుర్తించి, ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీ ఖాన్ బంజారాల నివాసం కోసం ప్రత్యేకంగా ఒక కొండ ప్రాంతాన్ని కేటాయించినట్లు చారిత్రక ఆధారాలు సూచిస్తున్నాయి, అదే నేటి బంజారా హిల్స్' . 1930ల నాటి గెజిట్ లు మరియు రెవెన్యూ రికార్డులు దీనికి సాక్ష్యాలుగా పేర్కొనబడుతున్నాయి. సేవాలాల్ మహారాజ్ గారు తన ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా ఈ ప్రాంతంలోని తండాలలో బస చేసి ఆధ్యాత్మిక బోధనలు చేసినట్లు చరిత్రలో పేర్కొనబడింది. ఇది బంజారా సమాజ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు.

వందల ఏళ్లుగా ఈ నగరాన్ని నమ్ముకుని జీవిస్తున్న ఒక జాతి చరిత్రను నేడు కనుమరుగయ్యేలా చేయడం అన్యాయమని ఆమె పేర్కొన్నారు, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బంజారా హిల్స్ నేడు కార్పొరేట్ శక్తుల ఆధీనంలోకి వెళ్లి, ఆ పేరు రావడానికి కారణమైన బంజారాల ఆనవాళ్లు అక్కడ కనిపించకుండా పోవడం బాధాకరమని అన్నారు. ఇప్పుడు సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని కూడా నగరం నుంచి దూరంగా అడవులకు తరలించాలని చూడటం అంటే బంజారాల అస్తిత్వాన్ని వారి చారిత్రక వారసత్వాన్ని నగరం నుంచి శాశ్వతంగా చెరిపివేయాలనే ప్రయత్నమేననిస్పష్టం చేశారు.

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారు కేవలం బంజారా తెగకు మాత్రమే పరిమితమైన నాయకుడు కాదని, ఆయన బోధనలు మరియు పోరాటాలు యావత్ భారతీయ సమాజానికి గర్వకారణమని సునీత బాలాజీ రాథోడ్ పేర్కొన్నారు. బ్రిటిష్ పాలన కాలంలో క్రైస్తవ మిషనరీల మత మార్పిడులను అడ్డుకుని, హిందూ ధర్మాన్ని కాపాడటంలో ఆయన కీలకపాత్ర పోషించారని, తన జాతి ప్రజలు తమ మూలాలను వదులుకోకుండా ధర్మమార్గంలో నడిపించారని తెలిపారు. గోమాత రక్షణ, ప్రకృతి ఆరాధన కోసం ఆయన చేసిన పోరాటాలు సాటిలేనివని, సకల ప్రాణికోటిని ప్రేమించాలనే సందేశం ఇచ్చిన అటువంటి ఆధ్యాత్మిక విప్లవకారుడి విగ్రహాన్ని హైదరాబాద్ వంటి అంతర్జాతీయ ప్రాధాన్యత గల నగర నడిబొడ్డున ప్రతిష్ఠించడానికి ప్రభుత్వం ఎందుకు సంకోచిస్తోందని ప్రశ్నించారు.

బ్రిటిష్ వారినే ఎదిరించి నిలబడ్డ సేవాలాల్ మహారాజ్ గారి చరిత్రను అటవీ ప్రాంతానికే పరిమితం చేయాలనే ప్రయత్నం, ఆయన విశ్వజనీన త్యాగాలను మరియు ధర్మ రక్షణ కోసం చేసిన పోరాటాలను చిన్నబుచ్చే చర్యగా భావిస్తున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రభుత్వం తక్షణమే ఈ చారిత్రక వాస్తవాలను గుర్తించి, సేవాలాల్ మహారాజ్ గారికి దక్కాల్సిన అసలైన గౌరవాన్ని కల్పిస్తూ హైదరాబాద్ నడిబొడ్డున విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సునీత బాలాజీ రాథోడ్ డిమాండ్ చేశారు కేవలం విగ్రహం ఏర్పాటు చేయడమే కాకుండా, ఆ మహానుభావుడి చరిత్ర పోరాటాలు మరియు సందేశం అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవడం

ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ఒకవేళ ప్రభుత్వం బంజారాల మనోభావాలను పట్టించుకోకుండా విగ్రహాన్ని మారుమూల ప్రాంతానికే పరిమితం చేయాలని చూస్తే, బంజారా సమాజం తరపున ప్రజాస్వామ్యబద్ధంగా పెద్దఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. బంజారాల ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్న ఈ అంశంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వెంటనే తన నిర్ణయాన్ని పునరాలోచించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



## మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్రమైన రోజు

### - బిఆర్ఎస్ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి14 (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని నిజాంపేట్ శ్రీ మాత నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ శ్రీ శక్తానందాగిరి స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పంచభూత లింగార్చన మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు. పంచభూత లింగార్చన ద్వారా ప్రకృతి తత్త్వాల పట్ల మనలో గౌరవభావం పెంపొందుతుందని, సమాజంలో శాంతి, ఐక్యతలు నెలకొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగ రాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్రరావు, పెద్దిరెడ్డి సుజాత, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, మాజీ సర్పంచ్ నాగేష్ చారి, దుండిగల్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి, అజయ్ చౌదరి, మేకల మధుసూదన్, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రదీప్, అజయ్ చౌదరి, బిక్షపతి, బొబ్బ శ్రీనివాస్, జశ్వంత్, సాయి, మహిళా నాయకురాలు లలిత, మరియు భక్తులు, స్థానికులు పాల్గొన్నారు..

## ప్రజాస్వామ్యానికి నాల్గో స్తంభం జర్నలిజం

**ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్**

**ప్రజల సమస్యలపై ధైర్యంగా నిలబడాలి.... మీడియాకు పిలుపు**

**ఉప్పల్ అభివృద్ధిలో నిర్మాణాత్మక పాత్ర పోషించాలి**

**ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి ఘన సన్మానం**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్ ఀ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ) సభ్యులు నూతన అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజాస్వామ్యంలో జర్నలిజం నాల్గో స్తంభంగా నిలుస్తుంది. ప్రజలకు నిజమైన, నిష్పక్షపాత సమాచారం అందించడం మాత్రమే కాదు, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలుగులోకి తీసుకురావడం కూడా మీడియా బాధ్యత. జర్నలిస్టులు ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా ధైర్యంగా ప్రజల తరపున నిలబడాలి" అని పేర్కొన్నారు.అలాగే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో మీడియా ప్రతినిధులు నిర్మాణాత్మక సూచనలు చేయాలని కోరారు.

ఉప్పల్ ప్రింట్ ఀ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం క్లబ్ అధ్యక్షుడు మరియు సభ్యుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, మేడ్చల్ జిల్లా ఓబీసీ రేపు నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 171వ వారం అన్నదానం

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి14 (వాయిస్ టుడే): హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పధంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్థానిక ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం 171వ వారం అన్న ప్రసాదం స్థానికుల తో కలిసి కొండ విజయ్ కుమార్ వడ్డించారు. ఈ సందర్భంగా కొండా విజయ్ మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందాని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామ దాడిని స్మరించుకుంటూ క్యాండిల్ ర్యాలీ

### నిర్వహించిన బిజెపి నాయకుడు ఏనుగుల తిరుపతి



కంటోన్మెంట్: ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే ప్రతినిధి): పుల్వామ ఘటన లో మారణ హోమాన్ని సృష్టించిన ఉగ్ర మూకల దాడిలో అశువులు బాసిన అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ మన దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తమ ప్రాణాలను ఫణంగా పెట్టి దేశ రక్షనే ధ్యేయంగా అమరులైనటువంటి వీర సైనికుల ను మహనీయులను స్మరించుకుంటూ బిజెపి నాయకులు మరియు భజరంగ్ దళ్ ,విశ్వహిందూ పరిషత్ , హిందూ వాహిని నాయకులు. వారికి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఓల్డ్ బోయినిపల్లి చివరి బస్ స్టాప్ నుండి ఓల్డ్ బోయినిపల్లి కూడలి వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు ఏనుగుల తిరుపతి.మాట్లాడుతూ.జిహాదీ మూకల నుండి మత ఛాందస వాద ఉగ్రవాదుల నుండి ఈ దేశాన్ని మన సనాతన ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతీ ఒక్క భారతీయుని పైన ఉన్నదని అయనఅన్నారు . భరత మాత ముద్దు బిడ్డలుగా అఖండ భారతావని నిర్మాణం కోసం కృషి చేయాలని ఆయన పిలుపును ఇచ్చారు.



# ఉత్తర అమెరికాలో మున్నూరు కాపు సమాజ ఏకీకరణకు కొత్త దిశ

## Munnurukapu Association of North America (MANA) మీట్

బేగంపేట్ (వాయిస్ టుడే) : Munnurukapu Association of North America (MANA) మీట్ -- 2026 కార్యక్రమం సభాధ్యక్షుడు ప్రొఫెసర్ సుంకరి రామ్ మూర్తి స్వాగత ప్రసంగంతో ఘనంగా ప్రారంభమైంది. సమాజ ఏకీకరణ, మహిళల సాధికారత, యువత భవిష్యత్తు, ఉద్యోగ అవకాశాలు, ఇమ్మిగ్రేషన్ సవాళ్లు వంటి కీలక అంశాలపై ఈ మీట్ లో విస్తృత చర్చ జరిగింది. అమెరికాలో నివసిస్తున్న మున్నూర్ కాపు సమాజాన్ని ఒకే వేదికపైకి తీసుకురావాలనే లక్ష్యంతో కార్యక్రమం నిర్వహించబడింది.




**సమాజ సేవా దిశగా ' మన '**
**కార్యకలాపాలు -- అధ్యక్షురాలు రమాదేవి**

నూతన అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ, అమెరికా లాంటి పెద్ద నగరాల్లో విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత ఇప్పుడు చిన్న నగరాలకు విస్తరించే దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు.

మన స్వచ్ఛంద, నాన్-ప్రాఫిట్ సంస్థగా ఇమ్మిగ్రేషన్, మ్యాట్రిమోనీ, సంపద నిర్మాణం, వ్యవస్థాపకత మరియు పెట్టుబడి రంగాల్లో సభ్యులకు సహాయం అందిస్తున్నామని వివరించారు. గత ఏడాది 60కి పైగా ఆన్‌లైన్ వర్క్‌షాప్‌లు నిర్వహించి మంచి స్పందన పొందామని చెప్పారు. సంస్కృతి పరిరక్షణలో భాగంగా సీతారామ కళ్యాణం, వనభోజనాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

యువత కోసం పబ్లిక్ స్పీకింగ్, జాబ్ ప్రిపరేషన్, కాలేజ్ ప్రిపరేషన్ తరగతులను ఉచితంగా ఆన్‌లైన్‌లో అందిస్తున్నామని పేర్కొంటూ, మున్నూరు కాపు సమాజాన్ని ఏకం చేయడం మరియు సభ్యత్వాన్ని రెట్టింపు చేయడం సంస్థ ప్రధాన లక్ష్యమని చెప్పారు. 2027లో అమెరికాలో జరగనున్న మున్నూరు కాపు సమావేశంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వెల్లడించారు.

**మహిళల సాధికారతే సమాజ బలం**
**- పుంజాల అలేఖ్య**

కార్యక్రమంలో పాల్గొన్న పుంజాల అలేఖ్య మాట్లాడుతూ, సమాజం ఒకరికొకరు సహకరించుకుంటేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. మహిళలను శక్తివంతం చేయడం, విద్యా మరియు ఇతర రంగాల్లో వారికి మద్దతు ఇవ్వడం ద్వారా సమాజం మరింత బలపడుతుందని తెలిపారు. అమెరికాలో నివసిస్తున్న ప్రజలకు అవసరమైన సహాయాన్ని గుర్తించి ఉమ్మడి సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐతీ. పి వినయ్ కుమార్ మాట్లాడుతూ, విదేశాల్లో స్థిరపడిన మున్నూరు కాపులు తమ మూలాలను మరచిపోకుండా యువతను సంప్రదాయాలకు అనుసంధానం చేయడం అత్యవసరమని అన్నారు. నైపుణ్యాభివృద్ధి, మెంటార్‌షిప్ మరియు వృత్తి మార్గదర్శకత ద్వారా కొత్త తరం ముందుకు రావాలని సూచించారు. సమాజ సంస్థలు పరస్పర సహకారంతో పనిచేస్తేనే దీర్ఘకాలిక అభివృద్ధి సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కుటుంబ సభ్యులు మన ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మన సభ్యులకు ఘనంగా సన్మానం చేసారు.







## ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాం

**టీపీసీసీ వర్కింగ్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలారెడ్డి**

**- సంగారెడ్డి చైర్ పర్సన్‌గా కూన వనిత సంతోష్**

**- సదాశివపేట చైర్ పర్సన్‌గా మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ**





సంగారెడ్డి (వాయిస్ టుడే ప్రతినిధి): మున్సిపల్ ఎన్నికలకు ముందు తాము చేసిన ప్రకటన మేరకు సంగారెడ్డి మున్సిపాలిటీకి చైర్మన్‌గా కూన వనితా సంతోష్‌ను, వైస్ చైర్మన్‌గా షేక్ షఫీ హాఫీజ్‌ను ఎన్నుకోనున్నట్టు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలారెడ్డి సంయుక్త ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు ముందే నియోజకవర్గంలోని జంట మున్సిపాలిటీలైన సంగారెడ్డి, సదా శివపేటలకు చైర్మన్, వైస్ చైర్మన్లను జగ్గారెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. జంట మున్సిపాలిటీల ప్రజలు తనపై, పార్టీపై నమ్మకముంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించినందుకు వారి రుణం తీర్చుకుంటానని చెప్పారు. ముందస్తుగా ప్రకటించిన ప్రకారమే ఎన్నిక అవుతారని తెలిపారు. అదేవిధంగా, సదాశివపేట మున్సిపాలిటీకి చైర్ పర్సన్‌గా మునిపల్లి అంజమ్మ సత్యనారాయణను, వైస్ చైర్మన్‌గా రేణుక చిరును ముందస్తుగా ప్రకటించిన విధంగానే ఎన్నిక ఉంటుందని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా ఈ నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందేనని వారు పేర్కొన్నారు. పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం నూతన పాలకవర్గాలు సమన్వయంతో పనిచేస్తాయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన బోణీ రెండు చోట్ల విజయం

**హైదరాబాద్‌లో పార్టీ నాయకుల ప్రెస్ మీట్ -- ఓటర్లకు కృతజ్ఞతలు**



హైదరాబాద్ (వాయిస్ టుడే) : తెలంగాణ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు తర్వాత జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. తెలంగాణ ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ, కష్టపడి పనిచేసిన నాయకులకు, గెలిచిన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. రెండు చోట్ల విజయాన్ని సాధించడం సంతోషకరమని, ఇదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో మరింత బలంగా పోటీ చేస్తామని పేర్కొన్నారు. పార్టీ ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో 330కిపైగా జనసేన అభ్యర్థులు బరిలో నిలిచినట్లు తెలిపారు. మంచిర్యాల్ కార్పొరేషన్ 34వ డివిజన్ నుంచి జనసేన అభ్యర్థి అగ్గు సాగర్ 31 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారని, అలాగే సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ 14వ వార్డులో జనసేన అభ్యర్థి ఆరూరి విజయలక్ష్మి నాగేశ్వరరావు 29 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు వెల్లడించారు.

తెలంగాణలో పార్టీని గుర్తించి ఓట్లు వేసిన ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తక్కువ సమయంలో కష్టపడి పనిచేసిన పార్టీ నాయకులు, శ్రేణులు, వీర మహిళలకు పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ రాష్ట్ర నాయకుడు రాదారం రాజలింగం మాట్లాడుతూ, తక్కువ సమయంలో శ్రమించిన పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపారు. ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలను మరింత బలంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని, రాబోయే GHMC ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా రాష్ట్ర నాయకత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. పార్టీ నాయకుడు ఆర్కే సాగర్ మాట్లాడుతూ, కష్టపడి పనిచేసిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణలో పార్టీ బోణీ కొట్టిందని, భవిష్యత్తులో మరింత బలంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వీర మహిళ చైర్మన్ కావ్య మండపాక సహా పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఐటీ కారిడార్లో రోడ్ల విస్తరణకు కసరత్తు

**అధికారుల సంయుక్త పరిశీలన**

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే): ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడమే లక్ష్యంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు విస్తరణ పనులపై దృష్టి సారించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కీలక మార్గాల్లో నెలకొన్న బాటిల్‌నెక్‌లను తొలగించి, రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు శనివారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన ఐఏఎస్, జలమండలి అధికారి అశోక్ రెడ్డి ఐఏఎస్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ భోర్కడే హేమంత్, సహదేవరావు ఐఏఎస్, ట్రాఫిక్-1 డీసీపీ జె. రంజన్ రతన్ కుమార్‌తో పాటు టీజీఐఐసీ జోనల్ మేనేజర్ ఎం. కవిత వివిధ శాఖల ఉన్నతాధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యంగా మాదాపూర్ లెమన్ ట్రీ హోటల్ నుంచి సైబర్ టవర్స్ వరకు, అక్కడి నుంచి మెడికోవర్ ఆస్పత్రి వరకు ఉన్న రహదారులను అధికారులు పరిశీలించారు. మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గం చెరువు, నెక్టర్ గార్డెన్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సాఫీగా సాగకుండా అడ్డుపడుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రహదారి వెడల్పునకు ఆటంకంగా ఉన్న ఆక్రమణలు, విద్యుత్ స్తంభాలు, నీటి పైప్‌లైన్ల వంటి యుటిలిటీల మార్పుపై ఆయా శాఖల మధ్య సమన్వయం ఉండాలని అధికారులు ఆదేశించారు. పనులు జరిగే సమయంలో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విస్తరణ పనుల ద్వారా ఐటీ కారిడార్‌లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటమే కాకుండా, ప్రయాణికుల భద్రత కూడా పెరుగుతుందని అధికారులు వెల్లడించారు.

## తెలంగాణ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

**తెలంగాణ ప్రదేశ్ కమిటీ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్**

**కాంగ్రెస్ మున్సిపల్ కార్పొరేషన్ విజయానికి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ మహేష్ గౌడ్ కృషి ఫలితం**



హైదరాబాద్ (వాయిస్ టుడే): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు మిద్దెల జితేందర్, తెలంగాణ ప్రదేశ్ కమిటీ సేవాదళ్ అధ్యక్షుడు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో మహాశివరాత్రి పరమశివుడికి ఎంతో ఇష్టమైన పర్వదినమని పేర్కొన్నారు. ఈ పర్వదినంలో భక్తులు చేసే పూజలు, భజనలు, శివనామస్మరణలతో శివాలయాలు మార్మోగుతాయని తెలిపారు. భక్తులు లింగాభిషేకం, శివపంచాక్షరీ జపం, ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తూ ఉపవాసాలు ఉండి జాగరణ చేస్తారని చెప్పారు.

అలాగే శివపార్వతుల కల్యాణం జరిగే పరమ పవిత్రమైన రోజుగా మహాశివరాత్రిని భావిస్తారని, చీకట్లను తొలగించి వెలుగులు నింపే పర్వదినంగా భక్తులు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని వివరించారు. భక్తులు "హర హర మహాదేవ", "ఓం నమః శివాయ" అని జపిస్తూ పరమేశ్వరుడి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ప్రజలందరూ పాడిపంటలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, భోళాశంకరుడి కరుణ రాష్ట్రంపై ఎల్లప్పుడూ ఉండాలని మిద్దెల జితేందర్ ప్రార్థించారు. తెలంగాణ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం, అలాగే మహేష్ గౌడ్ కృషి కీలక పాత్ర అని కొనియాడారు. ప్రభుత్వ పథకాలు, పార్టీ శ్రేణుల సమన్వయం, స్థానిక స్థాయిలో చేసిన ప్రచారం విజయంలో ప్రధాన కారణాలుగా తెలిపాయి. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, భవిష్యత్తులో కూడా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తామని మిద్దెల జితేందర్ తెలిపారు.

## జై సేవాలాల్ భుక్య రెడ్డి తండాలో సద్గురు సేవాలాల్ జయంతి ఉత్సవాలు

**- భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన సర్పంచ్ నరేష్ నాయక్**



కోనరావుపేట, ఫిబ్రవరి 14 ( వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల పరిధిలోని భుక్య రెడ్డి తండాలో శనివారం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గిరిజనుల ఆరాధ్య దైవం, అహింసా మూర్తి సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకొని తండా వాసులు భక్తిప్రపత్తులతో ఉత్సవాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక సర్పంచ్ నరేష్ నాయక్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ నాయక్ మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ చూపిన శాంతి, అహింస మరియు క్రమశిక్షణ మార్గంలో నడవడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. తండా ప్రజలందరూ ఐక్యమత్యంతో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు.

తండాలోని మహిళలు, యువతులు తమ సాంప్రదాయ గిరిజన దుస్తులు ధరించి సేవాలాల్ పాటలకు అనుగుణంగా చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి, తమ సంస్కృతిని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో తండా కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, యువజన సంఘాల నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాల అనంతరం అందరికీ ప్రసాద వితరణ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలి

**సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్.శ్రీనివాస్ రాజ్.**

**భీమేశ్వర ఆలయం లో పూజలు.**

**ఆర్టీసీ ఉచిత రవాణా బస్సు ప్రారంభం.**

**రాజన్న ఆలయ విస్తరణ పనులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి పరిశీలన.**



రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే)బీ రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలని, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్. శ్రీనివాస్ రాజ్ ఆదేశించారు. శ్రీ భీమేశ్వర ఆలయం లో స్వామివారిని దర్శించుకునేందుకు వేములవాడకు రాగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో అర్చకులు సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్. శ్రీనివాస్ రాజ్ కు స్వస్తి తో స్వాగతం పలికారు. ఆలయం లో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని అందజేసి, ఆశీర్వచనం అందించారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించిన ఫోటోలు పరిశీలించారు. పనులపై పలు సూచనలు చేశారు.వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి ఆలయం దాకా భక్తులను ఉచితంగా తరలించే ఆర్టీసీ బస్సులను సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను ఒక ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్ ఆదేశించారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ఆర్ అండ్ బీ, ఆలయ అధికారులు, ఆర్కిటెక్ట్ మూర్తి, కాంట్రాక్టర్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధాన ఆలయ విస్తరణ, ఇతర ప్రతి అభివృద్ధి పనికి సంబంధించి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. పనుల్లో వేగం పెంచాలని, అవసరమైన పనివారి సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు. పనుల పురోగతిలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని సమన్వయంతో పరిష్కరించాలని తెలిపారు. నాణ్యతతో పనులను పూర్తి చేయాలని సూచించారు. నూతన గోశాల నిర్మాణం, ఇతర అంశాలపై చర్చించారు. ఇప్పుడు ఉన్న గోశాలలో ఎన్ని కోడెలు ఉన్నాయని ఆరా తీశారు. వాటి సంరక్షణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ, గుడి చెరువు బండ్ పార్క్ పనులపై సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస్ రాజ్ కు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఏర్పాటు చేసి వివరించారు. ఈ సమావేశంలో ఆర్అండ్ బీ సీఈ రాజేశ్వర్, ఎస్ఈ రాములు ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 16న ప్రజావాణి రద్దు

**– సంగారెడ్డి కలెక్టర్ పి.ప్రావీణ్య**



సంగారెడ్డి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి): మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో జిల్లా అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున, ఈ నెల 16వ (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## దామోదరం సంజీవయ్య జయంతి

**పూల మాలలు వేసి నివాళులర్పించిన ఉత్సవ కమిటీ**

**ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్**

**మాల మహానాడు జాతీయ కార్యదర్శి సంజీవయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాగుల రాములు**



రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని సిరిసిల్ల లో దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దామోదరం సంజీవయ్య కమాన్ చౌరస్తా లోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు, శాలివాహన రాష్ట్ర నాయకులు నెల్లుట కనుకయ్య, ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి దశరథం, ఎస్సీ సబ్ ప్లాన్ అధ్యక్షులు కంసాల మల్లేశం, 26 వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డి మల్ల భాను, మాల మహానాడు అధ్యక్షులు కొంపెల్లి విజయ్ కుమార్, బిట్ల ప్రసాద్, పంగ రవి, సిరిగిరి రమేష్, పెరుమాండ్ల సంతోష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని సంజీవయ్య విగ్రహ ఆవిష్కరణ కమిటీ ఆధ్వర్యం లో నిర్వహించారు. దామోదరశీ సంజీవయ్య సేవల గురించి తెలియజేశారు.




## ఉన్నత విద్య సంస్థ లో యుజిసి సమానత్వ నిబంధనలను తక్షణమే అమలు చేయాలి

**విశ్వవిద్యాలయంలో కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలి;**

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు; ఎస్.రజినీకాంత్**

రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ అధ్యక్షతన శనివారం రోజు నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజినీకాంత్ హాజరయ్యి మాట్లాడుతూ.. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక విశ్వవిద్యాలయాల్లో కుల వివక్షతతో విద్యార్థులు మానసికంగా ఇబ్బందులు పడుతూ చదువులకు దూరమైన పరిస్థితి ఉంది కుల వివక్షతను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. అదేవిధంగా ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ ప్రోత్సాహానికి సంబంధించిన యుజిసి నిబంధనలను విద్యార్థులు సామాజికంగా అణగారిన వర్గాలు ఎన్నో సంవత్సరాలుగా సాగించిన పోరాట ఫలితంగా వెలువడిన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రీసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల కులవ్యక్షతకు ఎదుర్కొని మరణించడం జరిగింది. ఎంతోమంది విద్యార్థులు విశ్వవిద్యాలయాల్లో కుల వివక్షతను ఎదుర్కొంటున్నారు. కావున ప్రభుత్వం పకడ్బందీగా నిబంధనలను అమలు చేయాలి. యూజీసీ నివేదిక ప్రకారం 118 శాతం కుల వివక్షపై ఫిర్యాదులు పెరిగినాయి ఈ వివక్షత వల్ల విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లకుండా ఆరు శాతం తగ్గాయని అన్నారు. అన్ని విశ్వవిద్యాలయాల్లో రోహిత్ వేముల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. రానున్న రోజుల్లో హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బిల్ దేశంలో అమలు అయితే పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులు ఇంకా వివక్షతకు ఎదుర్కొంటారు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం 2020 ఐదు సంవత్సరాలు గడుస్తుంది ఈ ఐదు సంవత్సరాల్లోనే సంఘ్ పరివార్ అరాచకాలు పెరిగినయి. టిస్ సెంట్రల్ యూనివర్సిటీ దళిత పరిశోధకుడి పై దాడి, ఇలా రోజు రోజుకు విద్యాలయాలలో వివక్షతో దాడులు పెరిగిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం సమాజాన్ని సమాజాన్ని కుల ఆధారంగా విభజించే మనువాద సిద్ధాంతాలను వేగంగా రుద్దుతుంది. ఈ మధ్యకాలంలో విబిసిఏ బిల్లును తీసుకరావడమే ఉదాహరణ. విద్యాలయాల్లో వివక్షతకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాడాలి అన్నారు.

## ఉన్నత విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**టెన్త్ పరీక్షలకు సంసిద్ధులు కావాలి: మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి**

తిమ్మాపూర్,ఫిబ్రవరి 14(వాయిస్ టుడే):ఉన్నత విద్యలో రాణించే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఆయన తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లోని సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహం బాలికలతో మాట్లాడారు.విద్యార్థినీ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉన్నత విద్య వారధి వంటిదని, విద్యార్థులకు కీలమైన పదో వార్షిక పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు.ఇందుకు విద్యార్థులు చదువుపై దృష్టి సారించి పరీక్షల్లో రాణించాలన్నారు. వార్షిక పరీక్షకు కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని,అత్యంత కీలకంగా మారిన ఈ కొద్ది రోజులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యార్థులు అవగాహనతో ప్రణాళికాబద్ధంగా చదవాల్సిన అవసరం ఉందన్నారు. మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు తీసుకోవాలని ఆయన సూచించారు.గణితంలో ఎక్కువ మార్కులు సాధించేందుకు అవకాశాలు ఎక్కువన్నారు.అయితే చాలా మంది విద్యార్థులు గణతశాస్త్రమంటేనే బెంబేలెత్తిపోతుంటారని,విద్యార్థులు భయాన్ని వీడి గణితంపై శ్రద్ధ పెట్టాలన్నారు. సూత్రాలతో సాధన చేస్తే గణితంలో ఉత్తీర్ణత సాధించడం కష్టమేమీ కాదని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యార్థులు పదవ తరగతి పరీక్షల కోసం కష్టపడి చదివాలని ఆయన కోరారు.



## బీజేపీలో చేరిన మరో ఇద్దరు ఇండిపెండెంట్ కార్పొరేటర్లు

**కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో చేరిన 17,39వ డివిజన్ కార్పొరేటర్లు**

**మేయర్ ఎన్నిక నాటికి బీజేపీ బలం అనూహ్యంగా పెరిగే అవకాశం**

కరీంనగర్,ఫిబ్రవరి 14(వాయిస్ టుడే): కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందిన ఇద్దరు కార్పొరేటర్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు.17వ డివిజన్ కార్పొరేటర్ వేముల కవిత చంద్రశేఖర్,39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేశ్ బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు.వారిద్దరికీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు.ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే 1 ఇండిపెండెంట్, మరో ఏఐఎఫ్ బీ కార్పొరేటర్ కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి విచ్చేసి బండి సంజయ్ సమక్షంలో పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా మరో ఇద్దరి చేరికతో బీజేపీ బలం 34కు చేరింది.ఎక్స్ అఫిషియో హోదాలో స్థానిక ఎంపీ బండి సంజయ్ కు కూడా ఒక ఓటు ఉంటున్నందున మొత్తం బీజేపీ బలం 35కు చేరింది.వీరు గాకుండా మరో ఆరుగురు కార్పొరేటర్లు బీజేపీ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు.ఈ నేపథ్యంలో బీజేపీకి మేయర్ పదవి దక్కడం ఖాయమైంది.దీనిని దృష్టిలో ఉంచుకున్న బీఆర్ఎస్,కాంగ్రెస్ కు చెందిన కార్పొరేటర్లు,ఇండిపెండెంట్ కార్పొరేటర్లు బీజేపీలో చేరే అంశంపై తర్జన భర్జన పడుతున్నారు. కరీంనగర్ లో అభివృద్ధి పనుల కోసం కేంద్రం నుండి అధిక నిధులు వస్తుండటం,బీజేపీలో చేరితేనే తమ తమ డివిజన్ లో ఎక్కువ అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మరింత దగ్గర కావొచ్చనే భావనతో బీజేపీ ముఖ్య నేతలతో మంతనాలు జరుపుతున్నారు.కాంగ్రెస్ గత రెండేళ్ల పాలనలో కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం.రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవడం వంటి అంశాలను ద్రుష్టిలో ఉంచుకున్న ఆయా కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరితే పెద్దగా ఒరిగేదేమీ ఉండదనే అభిప్రాయానికి వస్తున్నారు.ఈ నేపథ్యంలో బీజేపీలో చేరే కార్పొరేటర్ల సంఖ్య అనూహ్యంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి.

## మాజీ ముఖ్యమంత్రి సంజీవయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**దళితుల అభివృద్ధి ఔన్నత్యం కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి దామోదరం సంజీవయ్య**

**మానకొండూరు ఎమ్మెల్యే, టిపిసిసి ఎస్ సి సెల్ చైర్మన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ**




కరీంనగర్,ఫిబ్రవరి 14(వాయిస్ టుడే):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే,పిసిసి ఎస్ సి సెల్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై జిల్లా కాంగ్రెస్ ఎస్ సి సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ ఎస్ టి సెల్ అధ్యక్షులు బానోతు శ్రవణ్ నాయక్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి మరియు తొలి దళిత ముఖ్యమంత్రిగా పని చేసినారు, కేంద్ర ప్రభుత్వములో అనేక మార్లు మంత్రిగా పనిచేయడంతో పాటు రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేసి అటు పార్టీకి, ఇటు ప్రజలకు సేవలు అందించారన్నారు.ఒక పేద కుటుంబం నుండి వచ్చి దళితుల అభివృద్ధి, ఔన్నత్యం కోసం నిరంతరం శ్రమపడిన వ్యక్తి, ఎలాంటి ఆస్తులు కూడబెట్ట కుండా పేదరికంలో జీవించిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారు.వారిని ఆదర్శంగా తీసుకొని నేడు కాంగ్రెస్ పార్టీ లో వి హనుమంతరావు లాంటి వారు నేటికీ కాంగ్రెస్ పార్టీ పట్ల విధేయతతో నిబద్ధతకు కట్టుబడి పనిచేస్తున్నారని,తుది శ్వాస వరకు తన జీవితాన్ని కాంగ్రెస్ పార్టీకి అంకితం చేసిన సంజీవయ్య జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వంగల విద్యాసాగర్,కుంభాల రాజ్ కుమార్, మామిడి అనిల్ కుమార్,బండారి రమేష్ గౌడ్, సుధాకర్ నాయక్,రంగా నాయక్,ఊట్కూరు రవీందర్ రెడ్డి, బండ విద్యాసాగర్ పాల్గొన్నారు.

# రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధం కండి

## సిపిఐ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపు




కరీంనగర్,ఫిబ్రవరి 14(వాయిస్ టుడే): రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేయడానికి సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ లోని సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో చిగురు మామిడి మండలానికి చెందిన ఇందుర్తి రెండు, సీతారాంపూర్,ముల్కనూర్,ముది మాణిక్యం,నవాబుపేట ఎంపీటీసీ స్థానాల పరిధిలోగల గ్రామాలకు చెందిన సిపిఐ ముఖ్య నాయకుల సమావేశం అందె చిన్నస్వామి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సిపిఐ నిర్మాణం కలిగి ఉన్న చిగురుమామిడి మండలంలో అనేక పర్యాయాలు ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలు ఉండడంవల్ల మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందించడంలో సిపిఐ ప్రజా ప్రతినిధులు పనిచేశారని,గత పది సంవత్సరాలుగా మండలంలో అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోబడడం లేదని,ముఖ్యంగా రైతాంగానికి సాగునీరు అందించడానికి వరద కాలువ పనులు అసంపూర్తిగా ఉన్నాయని వాటిపై సిపిఐ నాయకత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఇప్పటికీ అర్హులైన నిరుపేదలకు ఇండ్లు లేక,పెన్షన్లు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే అది కేవలం కమ్యూనిస్టులతోనే సాధ్యమవుతుందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు నిరంతరం ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేయాల్సిన అవసరం ఉందని,ప్రజల కోసం పోరాడినప్పుడే ప్రజలు గుర్తిస్తారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వదిస్తారని ఆ దిశగా సిపిఐ శ్రేణులు ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసి గెలవడానికి ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో సీపీఐ కి మంచి పట్టు ఉన్న మండలం చిగురుమామిడి అని అలాంటి మండలంలో ఎంపీటీసీ,జెడ్పిటిసి స్థానాలకు కైవసం చేసుకుని తిరిగి పూర్వవైభవాన్ని తీసుకరావాలని అందుకోసం పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పని చేయాలని శ్రీనివాస్ సూచించారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాజీ జెడ్పిటిసి అందే స్వామి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, అందె చిన్న స్వామి,బూడిద సదాశివ, మాజీ సర్పంచ్ గోలీ బాపు రెడ్డి, ముల్కనూర్ ఉప సర్పంచ్ పైడిపల్లి వెంకటేష్,వార్డు సభ్యులు అందె తిరుపతి,శాఖ కార్యదర్శులు ఎం.డి.ఉస్మాన్ పాషా,మంద ఎల్లయ్య,బోట్ల పోచయ్య,కాదసు మోహన్,కాత మల్లయ్య,చెప్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రతిపక్ష పాత్రలో ప్రజల పక్షాన నిలబడతాం

**బీజేపీ గెలుపులో మాజీ బీఆర్ఎస్ నేతలే ఎక్కువ**

**కాంగ్రెస్ బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం**

**బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లహరి శంకర్**



కరీంనగర్, ఫిబ్రవరి 14(వాయిస్ టుడే): నగర పాలక సంస్థ ఎన్నికల తీర్పును గౌరవిస్తూ, బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడతామని,నగర ప్రజల సమస్యలపై రాజీ పడకుండా పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు.కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగర ప్రజల తీర్పును శిరసావహిస్తున్నామని, తమను ఆదరించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.కార్పొరేషన్‌లో బీజేపీ సాధించిన 30 సీట్లలో 11 మంది మాజీ బీఆర్ఎస్ అభ్యర్థులే ఉన్నారని,ఇతర పార్టీల నేతలను చేర్చుకుని గెలవడం బీజేపీ నైతిక విజయం కాదని విమర్శించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇతర మున్సిపాలిటీల్లో బీజేపీ పరాజయం పాలవ్వడం కేంద్ర మంత్రి బండి సంజయ్ వైఫల్యమేనని ఎద్దేవా చేశారు.మేయర్ ప్రమాణ స్వీకారానికి ముందే బండి సంజయ్ ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని హరిశంకర్ డిమాండ్ చేశారు.గత పదేళ్లుగా బీఆర్ఎస్ అవినీతికి పాల్పడిందని ఆరోపించిన సంజయ్, అదే పార్టీకి చెందిన వారిని బీజేపీలో ఎలా చేర్చుకున్నారో సమాధానం చెప్పాలన్నారు.ఎన్నికల్లో ఒక్కో అభ్యర్థికి రూ.50 లక్షలు ఖర్చు చేశారని ఆరోపిస్తూ,ఆ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రజలకు వెల్లడించాలన్నారు.ఎన్నికల వేళ కాంగ్రెస్,బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరిందని ఆరోపించారు. గతంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్ హయాంలో అభ్యర్థులు అక్రమాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాలని ధైర్యంగా చెప్పారని, ఇప్పుడు బండి సంజయ్ తన కార్పొరేటర్ల విషయంలో అలాంటి హామీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు.

ఎన్నికల ముందు ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పిన బండి సంజయ్, గెలిచిన తర్వాత మాట మార్చారని విమర్శించారు. డివిజన్లలో బీఆర్ఎస్ అభ్యర్థులను లేకుండా చేస్తానని వ్యాఖ్యానించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, రాజకీయ ప్రతీకారం కాకుండా అభివృద్ధి మీద దృష్టి పెట్టాలని సూచించారు.మూడేళ్ల క్రితం శంకుస్థాపన చేసిన టీటీడీ ఆలయ పనులు ఎందుకు ఆగిపోయాయో చెప్పాలన్నారు.కేంద్ర మంత్రిగా నగరానికి ప్రత్యేక నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. కాగా,పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన కార్యకర్తలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని,పార్టీ కోసం శ్రమించిన వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ జక్కని ఉమాపతి,బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్,తొంటి రాజేందర్, రాచకొండ నరేష్, అనుమల్ల ఉమా శంకర్,దూలం సంపత్ గౌడ్,నాగుల కిరణ్ కుమార్ గౌడ్,దుర్గం శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.



## స్ట్రాంగ్ రూమ్ ఘటనపై పూర్తి విచారణ జరగాలి

**మ్యాచ్ ఫిక్సింగ్‌లా కనిపిస్తున్న హుజురాబాద్**

**ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాత విచారణ జరపాలి : ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

హుజురాబాద్ ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే): శుక్రవారం రోజు హుజురాబాద్ కేంద్రంలో జరిగిన పరిణామాల పై హుజురాబాద్ ఎం ఎల్ ఏ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంపై తీవ్రమైన అనుమానాలు కలిగిస్తున్నాయి. ఎన్నికల కౌంటింగ్ పూర్తికాకముందే కాంగ్రెస్ నాయకులు "మాకు ఇన్ని సీట్లు వస్తాయి" అని ముందుగానే ప్రకటించడం యాదృచ్ఛికం కాదు. ఎవరికెంత సీట్లు వస్తాయో ముందే చెప్పడం అంటే --- ఇది సాధారణ రాజకీయ అంచనా కాదు, మ్యాచ్ ఫిక్సింగ్ జరిగినట్టే అనిపిస్తోంది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే --- వారు ముందుగా చెప్పిన స్థానాలే చివరికి వారికి అనుకూలంగా రావడం. ఇది ప్రజల్లో అనుమానాలు పెంచుతోంది. స్ట్రాంగ్ రూమ్ తాళాలు పగలగొట్టడం, సీసీ కెమెరా ఫుటేజ్ తొలగించడం వంటి ఘటనలతో కలిపి చూస్తే --- మొత్తం ప్రక్రియపై సందేహాలు మరింత బలపడుతున్నాయి.

ఒక్క రోజులోనే తాళాలు పోయినవి అని ప్రచారం చేయడం వెనుక అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు ఒక్క పూట స్ట్రాంగ్ రూమ్ తాళం చెవిని కాపాడలేని అధికారులు ఉన్న తరుణంలో అందులో ఉన్న పోలింగ్ బాక్సులు భద్రంగా ఉన్నాయ అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన ఎన్నికల కమిషన్ ఈ సంఘటనపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల హుజరాబాద్ ఎమ్మెల్యే గా నేను తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాను. ప్రజలు తరుపున అడుగుతున్నా.. పోలీస్ అధికారులు, ఎన్నికల యంత్రాంగం ఎవరి కోసం పనిచేస్తోంది? ప్రజల కోసమా లేదా ఒక పార్టీ కోసమా? నేను స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను ఎన్నికలు అంటే ప్రజల తీర్పు. ఆ తీర్పును ఎవరైనా ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తే అది ప్రజాస్వామ్యానికి ప్రమాదం. కాబట్టి నేను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ను గట్టిగా డిమాండ్ చేస్తున్నాను: ఈ మొత్తం ఘటనపై నిష్పక్షపాత విచారణ జరపాలి. స్ట్రాంగ్ రూమ్ ఘటనపై పూర్తి సీసీటీవీ డేటా రికవరీ చేయాలి. బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే ఈ ఎన్నికల ప్రక్రియపై పునర్విచారణ చేయాలి. హుజురాబాద్ ప్రజల హక్కుల కోసం నేను ఎప్పుడూ పోరాడుతాను. ప్రజల ఓటును ఎవరైనా దొంగిలించే ప్రయత్నం చేస్తే --- వారిని ప్రజల ముందుకు తీసుకొచ్చే వరకు నేను వెనక్కి తగ్గను అన్నారు.

## రాత మారని గీత వృత్తి దారుల బ్రతుకులు

**- గీత వృత్తి దారుడు గట్టు ఐలయ్య గౌడ్ మృతి**



వీణవంక ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే): వీణవంక మండలం లోని కొండపాక గ్రామానికి చెందిన గట్టు ఐలయ్య గౌడ్ గౌడ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కడానికి వెళ్లి ప్రమాదవశాత్తు శనివారం ఉదయం 11-20 నిమిషాలకు తాటి చెట్టు పైన నుండి కింద పడి మరణించాడు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు కూతురు ఉన్నారు. కుటుంబాన్ని పెద్ద దిక్కు అయిన గట్టు ఐలయ్య చనిపోవడం వలన కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తు ప్రభుత్వం అతని కుటుంబానికి త్వరంగా ఎక్స్‌గ్రేషియా అందించాలని అలాగే ఈ ప్రమాదాలు జరగకుండా నివారించడానికి రాష్టం లోని గీత వృత్తి దారులందరికి సేఫ్టీ మోకులు అందించాలని గౌడ సంఘం సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అప్పుల బాధ తట్టుకోలేక రైతు ఆత్మహత్య



కోనరావుపేట, ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే) : కోనరావుపేట మండల కేంద్రంలో ముదిరాజ్ సామాజిక వర్గం చెందిన పని బాబు అనే రైతు అప్పుల బాధ తాళ లేక ఆర్థిక ఇబ్బందులతో ఇంటి వద్దనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మా కుటుంబానికి వ్యవసాయమే ప్రధాన ఆధారమని వ్యవసాయంలో ఎప్పుడు నష్టమే వస్తుందని ఎప్పుడూ చెబుతూ బాబు బాధపడేవారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని ఆయన ఆత్మహత్యతో ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబం అనాధగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల రోదనలతో విషాద ఛాయల అలుముకున్నాయి. కుటుంబాన్ని ప్రభుత్వం, ఎమ్మెల్యే ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రాజ్యాధికారం కోసం మాదిగలు సంఘటితం కావాలి

**మాజీ మంత్రి మోత్కులపల్లి నర్సింహులు**



కరీంనగర్,ఫిబ్రవరి 14(వాయిస్ టుడే):రాజ్యాధికారం కోసం మాదిగలు చైతన్యవంతులై సంఘటిత శక్తిగా ఎదగాలని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు పిలుపునిచ్చారు. కరీంనగర్ లోని ప్రతిమ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో మాదిగ మేధావుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెపల్లి రాజేందర్ అధ్యక్షతన జరిగిన మాదిగ మహాశక్తి ఆత్మీయ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రాజకీయాల పార్టీలను ఎంఐఎం పార్టీ నేత అసదుద్దీన్ ఒవైసీ శాసిస్తుండా, 12 శాతం జనాభా కలిగిన మాదిగలు వారి తరహాలోనే ప్రభుత్వాలను, రాజకీయ పార్టీలను శాసించాల్సిన అవసరం ఉందన్నారు. మాదిగల్లో ఐక్యతను సాధించినప్పుడు ఇది సాకారమవుతుందన్నారు. అందుకే మాదిగల్లో ఐక్యతను పెంపొందించాలనే మహత్తర ఉద్దేశంతోనే మాదిగల మహాశక్తి ఆత్మయ సభలు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు.ప్రతి నియోజకవర్గంలో సుమారు 50వేల వరకు ఉన్న ఎస్సీలంతా గంపగుత్తగా మనకే ఓట్లేసే స్థితికి రావాలన్నారు.

మాదిగ దండోరా ఉద్యమంలో ఎంతో మంది మాదిగలు అమరులయ్యారని వివరించారు.ఎస్సీ వర్గీకరణ సాధనలో వారి పాత్ర మరువలేనిదని కొనియాడారు.అమరుల స్తూపం, కోటి రూపాయలు,ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారని తెలిపారు.రాష్ట్రంలో అరకోటికి పైగా జనాభా ఉన్న మాదిగలు ఓట్లకే పరిమితమవుతూ అనాధలుగా బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం లేకపోవడమే మన జాతి వెనుకబాటు తనానికి కారాణమని పేర్కొన్నారు. టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీలకు ఇచ్చిన అసైన్డ్ భూములపై పూర్తిస్థాయిలో హక్కులు కల్పిస్తూ వారికే పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.అలాగే మూతపడ్డ లెదర్ పార్కులను తెరిపించడమే కాకుండా ఇంకా ఏర్పాటు చేయలేని లెదర్ పార్క్ ను ప్రారంభించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు కొన్నిచోట్ల లెదర్ పార్క్ స్థలాలను లీజుకు ఇచ్చారని, వాటి లీజులు రద్దు చేసి పార్కులను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.వరంగల్ మాజీ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ మాదిగలను ఏకతాటి పైకి తీసుకురావడమే కాకుండా మన ఓట్ల మన జాతి బిడ్డలకే ఓట్ల వేయడం ద్వారా రాజ్యాధికారాన్ని పొందాలన్నదే మాదిగ మహాశక్తి ఆత్మీయ సదస్సుల ఉద్దేశమన్నారు. దీనిని ఒక రాజకీయ శక్తిగా రూపకల్పన చేయడం జరిగిందని అనేక సంవత్సరాలుగా విడిపోయిన మాదిగల అందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చి ఈ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు.ఈ సదస్సులో ప్రొఫెసర్ కనుకయ్య, ఎం విజయ్ కుమార్,గజ్జెల స్వామి, పల్లెల వీరస్వామి,డాక్టర్ కె.శ్రీనివాస, బొంకూరు శంకర్,ఎం. దేవేందర్, బండా శ్రీనివాస్ తోపాటు మేధావులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, మాదిగల సంఘాల నేతలు పాల్గొన్నారు.




## పుల్వామా సంఘటన దేశానికి బాధాకరం

**టిఆర్పీ పార్టీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ**

**ఘనంగా నివాళులర్పించిన టిఆర్పీ పార్టీ నాయకులు.**

**అమరుల కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోవాలి**

**టిఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా**

కరీంనగర్,ఫిబ్రవరి 14(వాయిస్ టుడే): 2019 ఫిబ్రవరి 14 రోజున తేదీని వినగానే ప్రతి భారతీయుల రక్తం ఉడుకుతుంది.జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై పుల్వామా జిల్లాలో జైషే-మహ్మద్ ఉగ్రవాదులు జరిపిన ఆత్మాహుతి దాడిలో 40 మంది మన దేశ వీర జవాన్లు అమరులైన వారికి కరీంనగర్ జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా,జిల్లా కేంద్రంలో ఉద్యోగ విరమణ పొందిన ఆర్మీ జవాన్లతో కలిసి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు.అనంతరం రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ సుమారు 2500 మందికి పైగా జవాన్ల కన్వయ్లు వెళ్తుండగా,పేలుడు పదార్థాలతో నిండిన కారును ఉగ్రవాదులు జవాన్ల బస్సును ఢీకొట్టి ఆ ప్రాంతమంతా కన్నీటి కడలిగా మార్చడం దేశానికి చాలా బాధాకరమని అన్నారు.జవాన్ల త్యాగం మన బాధ్యత అని అంటూ ప్రతి రోజు దేశవ్యాప్తంగా మనం ఇంట్లో హాయిగా నిద్రపోతున్నామంటే, దానికి కారణం సరిహద్దుల్లో కాపలా కాసే సైనికులేనని గుర్తుచేశారు.వారు తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ ప్రజల ప్రాణాల్ని సురక్షితంగా కాపాడుతున్నారని అన్నారు. పుల్వామాలో అమరులైన జవాన్ల త్యాగం వృధా పోదు.ఆ ఘటన మన దేశాన్ని మరింత ఏకం చేసిందని హితవు పలికారు.వీర జవాన్ల త్యాగాలను మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ఉగ్రవాదం అనేది మానవాళికి పెద్ద శత్రువని అన్నారు. మన సైనికుల ధైర్య సాహసాలకు, అమరవీరులకు సెల్యూట్ చేస్తూ, వారి కుటుంబాలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ద్వారా సంఘీభావాన్ని తెలుపుతామని అన్నారు.దేశ రక్షణ సేవలో మరణించిన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని అన్నారు.యుద్ధంలో సైనికులు మరణించకుండా సకల సౌకర్యాలు ప్రభుత్వాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ,రిటైర్డ్ ఆర్మీ జవాన్లు సయ్యద్ షాహిద్ హుస్సేన్, సత్యనారాయణ రెడ్డి,ఎస్వీ బాబు,బాలయ్య,ఎండి శన్నా, నాయకులు ఎండి వాజిద్,చాంద్ పాషా,రాకేష్,ఎగుర్ల రమేష్, అంకుశవలి,ఇశ్రాత్ శావాలి,జింక లావణ్య,భోగ భాస్కర్,ఓర్సు రాజు, చిగుర్ల మోహన్,శేఖర్,విమల, చిత్ర,మంగ,మహబూబ్ అలీ,గణేష్ పాల్గొన్నారు.

## వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదం.. పెను ప్రమాదాన్ని తృటిలో తప్పించింది



చిగురుమామిడి, ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే): జనగాం జిల్లా రఘునాథపల్లి నుంచి మహారాష్ట్ర వైపు కాటన్ బేల్స్ లోడ్‌తో బయలుదేరిన RJ 09 GC 1442 లారీ, శనివారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. వివరాల్లోకి వెళితే... లారీ చిగురుమామిడి మండలం సీతారాంపూర్ స్టేజ్ దాటిన తర్వాత ఉన్న మూల మలుపు వద్దకు చేరుకున్నప్పుడు ఎదురుగా వస్తున్న మరో లారీని తప్పించేందుకు డ్రైవర్ ప్రయత్నించాడు. అయితే ఆ క్రమంలో వాహనం అదుపు తప్పి రహదారి పక్కకు ఒరిగి కిందపడింది. ఘటనతో ప్రాంతంలో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రమాద సమాచారం అందుకున్న చిగురుమామిడి పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ ఘటనలో డ్రైవర్‌తో పాటు ఎవరికి ఎలాంటి గాయాలు జరగలేదని చిగురుమామిడి ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. పెను ప్రమాదం తృటిలో తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. లారీ ఒరిగిపోవడంతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడగా, పోలీసులు తక్షణ చర్యలు తీసుకుని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## 150 ఏళ్ల దేశభక్తికి ప్రేరణ -వందేమాతరం..

వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 14 : వందేమాతరం 150వ జయంతోత్సవాల్లో భాగంగా , భారత్ వికాస్ పరిషత్ (బివిపి) ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో శనివారం వరంగల్ కరీమాబాదులోని న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హై స్కూల్ విద్యార్థులకు క్యాలెండర్లను పంపిణీ చేశారు. స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలతో పాటు వందేమాతరం పూర్తి పాఠంతో రూపొందించిన లామినేటెడ్, మల్టీకలర్ క్యాలెండర్లు (కాలమానిని) ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీవీపీ కార్యదర్శి కే సత్యనారాయణ మాట్లాడుతూ, వందేమాతరం-150 ఏళ్ల దేశభక్తికని ప్రేరణగా పేర్కొన్నారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేందుకు గాను భారత్ వికాస్ పరిషత్ కృషి చేస్తున్నదని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పోవడం శ్రీధర్ మాట్లాడుతూ, విద్యార్థులు వందేమాతరం స్ఫూర్తితో క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బివిపి ఉపాధ్యక్షుడు గోవిందరాజులు పాల్గొన్నారు. అనంతరం వరంగల్లోని సాహితీ స్కూలు కివి హై స్కూల్ ఇండియన్ కిడ్స్ హై స్కూల్ సరస్వతి హై స్కూల్ లలో సైతం క్యాలెండర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిల్లా రవి (సాహితీ స్కూల్), సతీష్ కుమార్ (కివి స్కూల్,) జ్ఞానేశ్వర్ సింగ్ (ఇండియన్ కిడ్స్ స్కూల్), యుగంధర్ రాజు (సరస్వతి స్కూల్,) ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..



# కాజీపేట ఐటిఐలో నూతన బ్యాచ్ ప్రారంభం

**ఐటిఐలో నూతనంగా భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ నిర్మాణం**

**ఐటిఐ కి ప్రహరీ గోడ, గేటు లేక ఇబ్బంది..**



కాజీపేట, వాయిస్ టుడే: ప్రభుత్వ ఐటిఐ కాజీపేట నందు శనివారం నూతన ఎలక్ట్రికల్ ల్యాబ్ ప్రారంభిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ సీతారాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 2.5 లక్షల వ్యయం గల మెటీరియల్ ను జాఫర్‌గడ్ మండలం ఉప్పుగల్లుకు చెందిన సుస్రో స్పెషాలిటీ ఆయిల్స్ ప్రై లిమిటెడ్ వారు అందజేయగా ఐటిఐ విద్యార్థుల సహకారంతో ఈ ల్యాబ్ ను తాయారు చేసుకోవడం జరిగిందన్నారు. సుమారు నెల రోజులపాటు ఈ ల్యాబ్ నిర్మాణానికి డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వెంకన్న,ఐటిఐ విద్యార్థులు మరియు స్టాఫ్ ఎంతగానో తోడ్పాడ్డారు అని తెలిపారు. ఈ సందర్భంగా ఐటిఐ లో నూతనంగా ప్రవేశపెట్టిన భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు గార్డ్ అఫ్ హానర్ తో అధికారులను ఆహ్వానించిన అనంతరం ఎలక్ట్రికల్ ల్యాబ్ ప్రారంభోత్సవం చేసారు. ఇటీవల చత్తీస్ గడ్,కలకత్తాలో జరిగిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ క్యాంప్ లో విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఐటిఐ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ అధికారుల సహకారం తో అన్ని ల్యాబ్ లను మనుగడలోకి తీసుకొచ్చామని,కొత్తగా కళాశాలలో భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ నిర్మించుకున్నామని..టర్నర్ ల్యాబ్ ని వరంగల్ ఐటిఐ నుండి కాజీపేట ఐటిఐ కి షిఫ్ట్ చేశామని.. అన్ని ల్యాబ్ లను మోడిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. లైబ్రరీ ని రెగ్యురైజ్ చేశామని 2025 సంవత్సరంలో 100 శాతం ఫలితాలు సాధించగా అందులో 43 మంది ఈసిఐఎల్ కంపెనీ కి అప్రెంటిషిస్ కి సెలెక్ట్ అయ్యారని తెలిపారు. ఐటిఐ కి ప్రహరీ గోడ, గేటు లేక ఇబ్బంది అవుతుందని.. ఇటీవల జరిగిన అడ్మిషన్లలో నాలుగు ట్రేడ్ లు అయినటువంటి టర్నర్,డ్రస్ మేకింగ్,సివిల్,స్టెనో గ్రాఫీ లకు అడ్మిషన్లు ఇవ్వలేదని పేర్కొన్నారు. స్థానిక కార్పొరేటర్ విజయ శ్రీ రజాలీ మాట్లాడుతూ ఐటిఐలో చాలా మార్పులు వచ్చాయని,ఐటిఐ సంబందించి ఎలాంటి సహకారమయిన అందించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. వరంగల్ ఐటిఐ ప్రిన్సిపాల్ చందర్ మాట్లాడుతూ శిక్షణ బాగా జరుగుతుందని మంచి స్కిల్స్ పొంది జీవితంలో స్థిరపడాలని అన్నారు. చంద్ర శేఖర్ (డీఈ పీటీ) మాట్లాడుతూ అవసరమైనా సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ముందుగా ఐటిఐ ల్యాబ్ చేయడానికి కృషి చేసిన విద్యార్థులకు ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ సీతారాములు అప్రియేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ జాతీయ క్యాంపులో పాల్గొన్న వారికి సర్టిఫికెట్స్ మరియు 26 జనవరి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడోత్సవాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఐటిఐ ఏటీసీ స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా వందన సమర్పణ తో ముగిసింది.

ఈకార్యక్రమంలో చక్రవర్తి, అనిల్, వాసిఖ్, వెంకన్న, నితిన్, శ్రీకాంత్, రాజేందర్, రోజావృషాలి, వసుందర, పద్మ, లత, తిరుపతమ్మ,రవి పాల్గొన్నారు.



## మానసికంగా అంగవైకల్య వ్యక్తిని చేరదీసి అక్కున చేర్చుకున్న కొండిల రాజు

వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 14 : కన్నతల్లీ దండ్రుల నే పట్టించుకొనీ కొడుకుల సంఘటనలు తరచుగా చూస్తున్న రోజుల్లో ముక్కు మొఖం తెలియని అబ గ్యున్నీ చేరదీసి అక్కున చేర్చుకొనీ మానవత్వాన్ని చాటాడు ఒక యువకుడు వివరాలోకి వెళితే గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ వరంగల్ పరిధిలో గల 40 వ డివిజన్ నానామియా తోట, కరిమాబాద్ కు చెందిన కొండిల రాజు అనే యువకుడు మానవ సేవే మాధవ సేవా అని చందం తో ముందుకు వెళ్తున్న సందర్భంగా శనివారం స్థానిక మానసిక అంగవైకల్యం గల వృద్ధునికి సమయానికి ఆహారం తినిపించి, పెట్టి అక్కున చేర్చుకున్నాడు, తన సేవా గుణాన్ని చాటుకున్నాడు,ఉర్సు గుట్ట ప్రాంతంలో మతి స్థిమితం లేని ఒక వ్యక్తి కీ పరిశుభ్రంగా స్నానం చేయించి, తనకు కావాల్సిన వైద్యం ఉచితంగా అధించి నయం చేయించిన ఉదార స్వభావన్నీ చాట్టుకొన్నాడు. సదరు డివిజన్ లో ఎంతో మంది కీ తనకు తోచిన సహాయం చేసి చేరదీస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తూ డివిజన్ ప్రజల మన్నులు పొందుతున్నారు.



## చాత్తాద శ్రీవైష్ణవ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గ ఎన్నిక

వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 14 : వరంగల్ జిల్లా చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం జిల్లా కార్యవర్గాన్ని నగరం లోని రంగసాయిపేట వరంగల్ శ్రీ రామానుజం జగదీశ్వర్ నివాసం ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా స్థాయి కార్యవర్గ సభ్యుల సమావేశంలో నూతన వరంగల్ జిల్లా చాత్తాద శ్రీవైష్ణవ సంగం 2026-2029 మూడు సంవత్సరాలకు గాను గౌరవాధ్యక్షులుగా శ్రీ రామానుజం జగదీశ్వర్,జిల్లా అధ్యక్షులుగా తిరుణహరి. చందర్, ప్రధాన కార్యదర్శి గా దాస్యం. రూపావతి, ఉపాధ్యక్షులుగా మిట్టపల్లి. శ్రీనివాస్, దాస్యం. శ్రీనివాస స్వామి, మహిళ ఉపాధ్యక్షులు గా ధాశరధి ప్రభావతి, గోవిందం.పద్మావతి, కోశాధికారి గా దాస్యం.నారాయణ స్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు గా జగన్నాదం వేణుగోపాల్, దాస్యం నవీన్, సంప్రదాయ కార్యదర్శి గా వరయోగుల.వేణుమాధవ్, స్పోర్ట్స్ కల్చరల్ ఆర్గానైజర్ గా పుల్లఖండం. నీరజ, సమన్వయ కర్త గా దాస్యం. రంగనాధ స్వామి, ఈసీ సభ్యులు. వరయోగుల.వేశికటేశ్వర్లు,పుల్లఖండం. సత్యనారాయణ, లక్ష్మణ్, హరిప్రసాద్, శ్రీకాంత్ స్వామి, రేపల్లె. నరేందర్, కుర్మాచలం.ఆంజనేయులు, వరయోగుల. కృష్ణ, ఎస్పీ. శ్రీనివాస్ స్వామి, జగన్నాదం. ఉషశ్రీ, వరయోగుల అర్చన, లక్ష్మి ప్రసాద్, కార్యవర్గం ఏకగ్రీవంగ సుమారు 60 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఇట్టి నూతన ఎన్నిక పారదర్శకంగా నిర్వహించిన రామనుజం జగదీశ్వర్, దాస్యం.రంగనాధ స్వామి, భూపాలపల్లి.రవి కుమార్, వర్ధన్నపేట శేషగిరి, నవీన్, నర్సంపేట నుండి ఎస్పీ శ్రీనివాస్ పాల్గొని నూతన కార్యవర్గం బాధ్యతలు ఎజెండా పై చర్చించి వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు.

నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తిరుణహరి.చందర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో చాత్తధ శ్రీవైష్ణవ బంధు సేవలో ఒక మెగా ఆత్మీయ సమ్మేళనం, వివాహ పరిచయ వేదిక, బతుకమ్మ, ముగ్గులపోటి కార్యవర్గ సమావేశలు, ఆధాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. ఇట్టి కార్యక్రమం లో పూర్వ అధ్యక్షులు శ్రీరామనుజం జగదీశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర సంఘానికి అనుబంధంగా వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు మూడు సంవత్సరాలకి గాను బంధుసేవలకై అందరు ముందుకు రావాలని కార్యక్రమాల్లో కలిసికట్టుగా బంధుసేవలో ఉండాలని చెప్పారు, అనంతరం నూతనంగా ఎన్నికైన వారు వరంగల్ జిల్లా చాతాధ శ్రీవైష్ణవ సంగం పేరు నిలపెడతామని చెప్పారు ఎన్నికైన అందరికి సీనియర్ కార్యకర్త దాస్యం. రంగనాధ స్వామి కృతజ్ఞతలు చెప్పారు.

## క్రీడల్లోరాణిస్తే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు



తొర్రూరు, ఫిబ్రవరి 14 వాయిస్ టుడే : ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు సులభతరమవుతాయని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకొని సేవాలాల్ శోభాయాత్ర కమిటీ కన్వీనర్ మాలోతు సురేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు.ఈ క్రీడలను క్రీడలను ఎంఈఓ ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల నుంచి 40 జట్లు పాల్గొన్నాయి. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలికి తీయడం కోసం ఆటల పోటీలు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు తమకు నచ్చినక్రీడలో ఆసక్తి పెంచుకుని ప్రావీణ్యం పొందితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం ఇస్తుందన్నారు.విద్యా,క్రీడా ప్రమాణాలు పెంపొందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో ప్రోత్సహిస్తే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని ఆ దిశగా పీఈటీలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం జెల్లా లక్ష్మీనారాయణ, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.యాదగిరి నాయక్,గిరిజన సామాజికవేత్త జె.సాయి కృష్ణ,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పిడి ప్రవీణ్ రెడ్డి,ఎం సిపిఐయు పార్టీ జిల్లా నాయకులు అరుణ్ నాయక్,టిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ నాయక్, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్,సేవాలాల్ సేన జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ నాయక్,గిరిజన సంఘం యూత్ నాయకులు బాలాజీ,సంతోష్ నాయక్ పాల్గొన్నారు.



## వెయ్యిస్థంభాల ఆలయం దర్శించుకున్న ఎమ్మెల్యే

**భద్రకాళి ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు..**

**మెరీడియన్ స్కూల్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని**

హనుమకొండ, వాయిస్ టుడే: మహా శివరాత్రి వేడుకల సందర్భంగా వరంగల్‌లోని ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీ రుద్రేశ్వర స్వామి (వెయ్యి స్తంభాల ఆలయం) లో శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి శ్రీ రుద్రేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రత్యేక అభిషేకం,పూజలు నిర్వహించారు. అనంతరం లోకకల్యాణార్థం నిర్వహించిన పార్వతి పరమేశ్వరుల కళ్యాణం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనం చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి నాయిని నీలిమ రెడ్డి, కుమార్తె డాక్టర్ గోదా విష్ణురెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ,ఇతర కుటుంబ సభ్యులు,తదితరులు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా భద్రకాళి దేవాలయంలో భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

**మెరీడియన్ స్కూల్ ప్రారంభం..**



ఆరేపల్లి శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన మెరీడియన్ స్కూల్‌ను వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ విద్యా ప్రమాణాలను పెంపొందించే దిశగా మెరీడియన్ వంటి విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జన్ను షీబా అనిల్ కుమార్,మెరీడియన్ విద్యాసంస్థల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల పరిజ్ఞానం పెంచే ఇంగ్లీష్ ఫర్ బిలియన్స్ పుస్తక ఆవిష్కరణ

**ఆంగ్ల పుస్తక ఆవిష్కరణ చేసిన వశిష్ట కళాశాల డైరెక్టర్ వి. సత్యనారాయణ గౌడ్**




నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 14: డిగ్రీ సెకండ్ సెమిస్టర్ విద్యార్థులకు ఉపయోగపడే ఆ కంపేనియన్ టు ఇంగ్లీష్ ఫర్ బ్రిలియన్స్అనే ఇంగ్లీష్ పుస్తకాన్ని వశిష్ట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అఖిలేష్ కుమార్ సింగ్ రచించారు. ఈ పుస్తకాన్ని శనివారం కళాశాలలో వశిష్ట కళాశాల డైరెక్టర్ వి .సత్యనారాయణ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిగ్రీ సెకండ్ సెమిస్టర్ విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టుపై మంచి పరిజ్ఞానాన్ని, సరళమైన భాషలో అందించడంలో విశేషంగా కృషిచేసిన రచయిత అఖిలేష్ కుమార్ సింగ్ ను అభినందించారు. విద్యార్థులు ఈ పుస్తకాన్ని పట్టుదలతో చదువుకొని పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని అన్నారు. డిగ్రీలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులు కావడానికి ఈ పుస్తకం ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సరోత్తమ్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్మల్ ప్రజలకు అందుబాటులో ఉంటూ.. సేవ చేయండి: ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 14: నిర్మల్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవకు అంకితం కావాలని బిజెపి సభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సూచించారు నిర్మల్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి తరఫున పోటీ చేసి గెలుపొందిన 13 మందినూతన కౌన్సిలర్లను ఆయన అభినందించారు కాలనీలోని సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు అదేవిధంగా వార్డులో అన్ని సమస్యలు తెలుసుకొని ప్రజల్లో ఉండాలని ఏలేటి మహేష్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే నూతన కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## నిర్మల్ నూతన పాలకవర్గంతో అభివృద్ధి జరిగేనా!?




నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 14 : నిర్మల్ మున్సిపల్ ఎన్నికల్లో నూతనంగా గెలిచిన కౌన్సిలర్ లు అభ్యర్థులతో ఈనెల 16న తేదీన ప్రమాణ స్వీకారం ఉండనుంది కాంగ్రెస్ పార్టీ అధికారం కి వచ్చి 2 సంవత్సరాలు పూర్తయిన నిర్మల్ పట్టణ అభివృద్ధికి ఒక రూపాయి కూడా నిధులు రాలేవు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో నిర్మల్ మున్సిపాలిటీకి రూపాలు 15 కోట్లు నిధులను మంజూరు చేస్తూ ప్రకటించారు నూతన పాలక వర్గమైన అభివృద్ధికి పాటుపడాలని పుర ప్రజలుకోరుతున్నారు.



## కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

మాడ్గులపల్లి ఫిబ్రవరి 14(వాయిస్ టుడే): మండలంలోని కల్వెలపాలెం తోపుచర్ల కుక్కడం గ్రామాలల్లో పలువురి బి ఆర్ ఎస్ కార్యకర్తల కుటుంబాల ఇళ్లలోకి వెళ్లి శనివారం పరామర్శించడం జరిగింది. ఇటీవల కల్వెలపాలెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కేసాని పూర్ణయ్య తండ్రి కేసాని సత్యనారాయణ మృతి చెందడంతో వారి కుటుంబాలని, కంబల గోపి రోడ్డు ప్రమాదం లో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడగా అతనితో పాటు కుక్కడం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త ఎలుగూరి బిక్షం ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది . ఇరువురి కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు పరామర్శించారు. ఆయన వెంట బీర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, కుక్కడం సర్పంచ్ నకిరేకంటి ప్రసన్న రాబర్ట్,ఉప సర్పంచ్ మస్తాన్ అలీ, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, మాజీ ఎంపీటిసీ పుట్ట పద్మ,చొక్కారావు నాంపల్లి జగన్, రామస్వామి, ఏలుగూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశవాణిలో ఘనంగా రేడియో కిసాన్ దివస్

**సమీకృత వ్యవసాయంతో అధిక లాభాలు**

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు.**

**కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ భరత్**




కొత్తగూడెం రేడియో స్టేషన్లో శనివారం రేడియో కిసాన్ దివస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలిత రేడియో కేంద్రం ప్రాంగణంలో పలు ఔషధ, పూల మొక్కలతో ఏర్పాటు చేసిన "ప్రకృతి మాత గ్రీన్ గార్డెన్ " ను స్టేషన్ ప్రోగ్రామ్ హెడ్ కొలిపాక శంకరరావు ప్రారంభించారు. అనంతరం స్టేషన్ ప్రోగ్రాం హెడ్ కొలిపాక శంకరరావు అధ్యక్షతన జరిగిన సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. బాబురావు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ టీ.భరత్ , జిల్లా మత్స్యశాఖ అధికారి ఇంతియాజ్ అహ్మద్, రామవరం పశు వైద్యులు డాక్టర్ జి. ఆనందరావు, పలువురు ఆదర్శ, అభ్యుదయ రైతులు పాల్గొని మాట్లాడారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే సమీకృత వ్యవసాయం ద్వారా సాధ్యమవుతుందన్నారు. పంటలతో పాటుగా చేపలు, కోళ్లు, మేకలు, ఇతర పంటలతో వ్యవసాయం చేస్తే రైతుకు ఎంతో లాభామని తెలిపారు. రైతులను చైతన్య వంతులు చేసేందుకు రేడియో ద్వారా ప్రసారం చేస్తున్న వ్యవసాయ కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగ పడుతున్నాయన్నారు. అనేక సంవత్సరాలుగా రేడియో ద్వారా రైతులకు అందిస్తున్న వ్యవసాయ కార్యక్రమాల ద్వారా రైతుల్లో ఆసక్తిని, చైతన్యాన్ని కలిగిస్తున్న ఆకాశవాణి కి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని రైతు ఉపయోగ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

రేడియో కార్యక్రమాల వలన వ్యవసాయంలో వస్తున్న మార్పులు, సాంకేతిక పద్ధతులను వివరించడం ద్వారా పంటల సరళలో మార్పు వచ్చిందని, అధిక దిగుబడులు సాధ్యమవుతున్నాయని పలువురు ఆదర్శ రైతులు ఈ సందర్భంగా తెలిపారు. కిసాన్ దివాస్ పురస్కరించుకొని పలువురు అభ్యుదయ రైతులను, అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు గొట్టిపాటి వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, క్రీస్తు రాజు, సందీప్, హనుమా, మొక్కల పెంపకం దారులు నూర్వి రాజశేఖర్, రామంచి శ్రీనివాస్, రేడియో స్టేషన్ ఇంజనీరింగ్ సిబ్బంది బాబు సింగ్, సుమన్, ఆనంద్, కోటేశ్వరరావు, రేడియో జాకీలు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ఆలయాల్లో భారీ బందోబస్తు : నిర్మల్ ఎస్పీ



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 14: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ముఖ్య శివాలయంలో భక్తులు భారీ సంఖ్యలో దర్శనం తరలివచ్చే అవకాశం ఉంది కాబట్టి ఈ నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ జానకి షర్మిల తెలిపారు నిర్మల్ జిల్లాలోని క దిలే పాప హరేశ్వర బాబా పూర్ రాజరాజేశ్వర స్వామి బురుగు పల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయంతో నగరేశ్వర వాడ శివాలయం మరియు పలు ఆలయాలతో పాటు పట్టణంలోని అన్ని ఆలయాల్లో భద్రత ఏర్పాటు ఇస్తున్నామని తెలియజేశారు.

## న్యాయవాది ఖదీర్ హత్యను తీవ్రంగా ఖండించిన హైకోర్ట్ అడ్వకేట్ రాపోలు భాస్కర్



ఎల్ బి నగర్ ఫిబ్రవరి 14(వాయిస్ టుడే): రంగారెడ్డి జిల్లా.. అత్తాపూర్ పరిధిలో.. సులేమాన్ నగర్లోని తన ఆఫీసులో ఉన్న ఖదీర్ పై దుండగులు కత్తులతో దాడి చేసారు. పలుమార్లు పొడవడంతో అక్కడికక్కడే ఖదీర్ మృతి చెందాడు.. ఇట్టి విషయంపై హైకోర్ట్ అడ్వకేట్ రాపోలు భాస్కర్ మీడియా ముఖంగా మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో న్యాయవాదులకు కనీస భద్రత లేకుండా పొయ్యింది, ఈ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల మీద ఇంత దుర్మార్గంగా హత్యలు జరుగుతున్న పట్టించుకోవట్లేదు. నిన్న కాక మొన్న చేవెళ్ల న్యాయవాది స్వప్న హత్య, గతంలో గట్టు వామనరావు అతని భార్య నాగమణి, రంగారెడ్డి కోర్టు న్యాయవాది ఇజ్రాయిల్ మరెందరో న్యాయవాదులు హత్య చేయబడ్డారు. ప్రతి ఒక్కరి తరుపున న్యాయం కోసం కోట్లాడే న్యాయవాదుల మీద ఇలాంటి హత్యలు జరుగుతుంటే కేంద్ర రాష్ట్ర పభుత్వాలు ఏం చేస్తున్నట్లు ? ఇప్పటికీ అయిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేలుకొని అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ వెంటనే అమలు చెయ్యాలి అని ఆయన డిమాండ్ చేశారు.

## మహాశివరాత్రి సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

వాయిస్ టుడే ఝరాసంగం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ ఆర్టీసీ డిపో అధికారులు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన కేతకి సంగమేశ్వర ఆలయం (ఝరాసంగం) మరియు ఏడుపాయల జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులను ప్రారంభించారు. ఈ ప్రత్యేక బస్సులను జహీరాబాద్ టౌన్ ఎస్.ఐ వినయ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ టి. స్వామి మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు భక్తులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి ఇబ్బందులు పడకుండా, అనుభవజ్ఞులైన డ్రైవర్లు కలిగిన సురక్షితమైన ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి భక్తులు క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన కోరారు. పండగ రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.




## బైరమల్ ఫ్లై ఓవర్‌కి మహాత్మ జ్యోతి రావు పూలేగా నామకరణం చేసిన టి ఆర్పీ నాయకులు

ఎల్బీనగర్ ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే): తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్వర్యంలో ఎల్బీనగర్ , సాగర్ రింగ్ రోడ్డులోని బైరమల్ గూడ ఫ్లై ఓవర్‌కి మహాత్మా జ్యోతిరావు పూలే ఫ్లై ఓవర్ గా నామకరణం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంఛార్జ్, టిఆర్పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సుదగాని హరిశంకర్ గౌడ్ హాజరనారు. రంగారెడ్డి జిల్లా టిఆర్పి అధికార ప్రతినిధి శ్రీ బొంగు వెంకటేష్ గౌడ్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి భావన వెంకటేష్ , రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు శ్రీ బొడ్డుపల్లి చంద్రశేఖర్ , రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కొట్ల వాసుదేవ్ , రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శ్రీ పాకాల నర్సింహ్మా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సింగం అరుణ్ నాయకులు అంజన్ కుమార్ యాదవ్ ఈ మహేష్ గౌడ్ టిఆర్పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాగార్జునసాగర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్


నాగార్జునసాగర్, ఫిబ్రవరి, 14 (వాయిస్ టుడే): అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ లోని సాగర్ ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి, విజయ విహార్ మేనేజర్ కిరణ్లు జిల్లా కలెక్టర్కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సాగర్ జలాశయంలో లాంచీ లో విహరించి తర్వాత బుద్ధ వనాని సందర్శించారు. బుద్ధవనములోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం బుద్ధ చరితవనం, ధ్యానవనం, మహా స్థూపాన్ని సందర్శించారు. అనంతరం బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు. అటుపైన మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించారు. వీరికి బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, బుద్ధవనం ఆర్ట్స్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్రావు, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధ వనం కండువాల తో, బుద్ధ వనం బ్రోచర్లతో కలెక్టర్ దంపతులను సన్మానించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ డ్యాం, బుద్ధవనం విశేషాలను వివరించారు.

## కృష్ణమ్మ ఒడిలో దక్షిణ కాశీగా ఏలేశ్వర మల్లయ్య

**ఏటా ఒక్కసారే లభించే మల్లయ్య అరుదైన దర్శనం**

**ప్రకృతి అందాల నడుమ ఆధ్యాత్మిక యాత్ర**

**మహాశివరాత్రి వేళ జలయాత్రకు ప్రత్యేక లాంచీలు**



నాగార్జునసాగర్ ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే) : అటు కృష్ణమ్మ గలగలలు ఇటు నల్లమల అడవుల నిశ్శబ్దం వీటి మధ్యలో సాగర్ జలాల మధ్యలో ఒదిగిపోయిన ఆధ్యాత్మిక ఏలేశ్వరం,ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ క్షేత్రం భక్తుల సందడికి సిద్ధమైంది నాగార్జునసాగర్ జలాశయం మధ్యలో వెలసిన ఈ ఆలయాన్ని దర్శించుకునేందుకు తెలంగాణ పర్యాటక శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది, శనివారం నాగార్జునసాగర్ లాంచీ యూనిట్ అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం ఆదివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఏలేశ్వరం మల్లయ్య గట్టు దర్శనాలకు లాంచీ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు,భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శీను నాయక్,పట్టణ ఎస్ఐ ముత్తయ్య పోలీసుల



భద్రత ఏర్పాట్లు చేశారు,విజయవిహార్ లాంచీ పాయింట్ వద్ద ప్రత్యేక బందోబస్తు నిర్వహించ నున్నారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,భక్తులు క్రమశిక్షణతో లాంచీలు ఎక్కేలా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు,ఈ ప్రాంతం,మహాశివరాత్రి వేళ భక్తుల కోలాహలంతో దక్షిణ కాశీ గా మారుతుంది ఏటా శివరాత్రి పర్వదినాన మాత్రమే లభించే ఈ అరుదైన దర్శన భాగ్యం కోసం భక్తులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు,కృష్ణా నదిపై ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఒక కొండ,ఆ కొండపైనే కాత్యాయనీ దేవి మల్లికార్జున స్వామి కొలువై ఉన్నారు,1962కు పూర్వం ఇక్కడ 21 రోజుల పాటు అంగరంగ వైభవంగా జాతరలు జరిగేవని చరిత్ర చెబుతోంది నేడు సాగర్ జలాశయం మధ్యలో ఉన్న ఈ ఆలయానికి చేరుకోవడమే ఒక అద్భుతం,ఈ యాత్ర శాసనాల సాక్షిగా,కాకతీయ చక్రవర్తుల కాలంలో ఇక్కడ విశేష పూజలు జరిగినట్లు ఆధారాలు ఉన్నట్లు పలువురు చెబుతున్నారు కొండపై ఉన్న మల్లయ్య గట్టు మాత్రం భక్తుల పాలిట చెక్కుచెదరని నమ్మకంగా నిలిచింది,పర్యాటక శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లాంచీల్లో భక్తులు క్రమ పద్ధతిలో వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు నది మధ్యలో ప్రయాణం కాబట్టి భక్తులు తొందరపడకుండా అధికారుల సూచనలు పాటించాలని పోలీసులు కోరుతున్నారు.



## ఝురి బి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 14: నిర్మల్ జిల్లా తానూర్ మండలం లోని ఝురి బి గ్రామం లో ఈరోజు బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ ఝురి బి గ్రామం లో నడుస్తున్నటువంటి ఇందిరమ్మ ఇళ్ల ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు ఇల్లు కట్టడానికి చాలా మంచి అవకాశం ఇచ్చింది ప్రతి ఒక్కరు కూడా ఇల్లు లేని వారు గ్రామంలో ఇల్లు కట్టుకోవాలని సూచించారు అలాగే ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు దుర్వినియోగం కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంద్రమ్మ ఇండ్ల బెనిఫిషర్ ఖాతాలోని నేరుగా వేస్తుంది. ఎవరికి లంచం ఇవ్వకుండా నేరుగా ఎక్కడ ఆగకుండా నేరుగా పని అవుతుంది. బెస్మిట్ మీట్ లెవెల్ వరకు లక్ష రూపాయలు, డోర్ లెవెల్ కు లక్ష రూపాయలు. స్లాబ్ కొరకు లక్ష 40 వేల రూపాయిల వరకు వెంట వెంటనే అమౌంటు పడడం జరుగుతుంది. ఇంద్రమ్మ రాజ్యం గరీబోళ్ల రాజ్యం కాబట్టి గ్రామంలో ఇల్లు లేని వారు తప్పకుండా మాకు పేరు ఇవ్వండి వారిని ఇండ్ల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఇండ్ల మంజూరుకు కృషి చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ ఇన్చార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ముధోల్ నియ ముధోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి నారాయణరావు పటేల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నారాయణరావు పటేల్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న, మాజీ జెడ్పిటిసి ఉత్తం భలేరావు బోసి, నందగావ్ మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఘని మాజీ ఎంపీటీసీ పోశెట్టి, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ పటేల్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ దిగంబర పటేల్, మౌలాఖాన్ , బొడ్డోళ్ళ నాగన్న , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## మెట్‌పల్లి పట్టణ పాత్రికేయ మిత్రులకు... మెట్ పల్లి ప్రజలకు ధన్యవాదాలు

**– బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు,రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు**

మెట్ పల్లి:వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.ఫిబ్రవరి 14: జగిత్యాల జిల్లా మెట్ పల్లి మున్సిపల్ ఎన్నికల్లో నమ్మకంతో అధిక స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని,పట్టణ సమగ్రాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు పేర్కొన్నారు. గత రెండు రోజుల క్రితం విడుదలైన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అభ్యర్థులు మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్న సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమ పార్టీ అభ్యర్థుల గెలుపుతో మెట్ పల్లికి పూర్వ వైభవం వచ్చిందన్నారు. మెట్ పల్లి పట్టణంలో తమ అంచనా ప్రకారం 26 వార్డులకు 14 వార్డులు గెలుస్తాం అనుకున్నామని,కానీ పది స్థానాలు కైవసం చేసుకున్నామన్నారు. బీజేపీ గతంలో మెట్ పల్లికి కంచుకోటగా ఉందని,ఇక్కడి నుండి సీనియర్ నాయకులు చెన్నమనేని విద్యాసాగర్ 4 సార్లు ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ వాదం ఉన్నప్పుడు రెండు దఫాలు కోరుట్ల నియోజకవర్గ వర్గ ప్రజలు బీఆర్ఎస్ కు మొగ్గు చూపారని, ఇప్పుడు మళ్లీ బీజేపీకి ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ పదవిని సొంతం చేసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో మెట్ పల్లిని స్మార్ట్ సిటీగా మార్చుకోవడానికి అవసరమైన ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. తెలంగాణలో మార్పు మెట్ పల్లి నుంచే మొదలయిందని, త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ హవా ఉంటుందని పేర్కొన్నారు. కాగా మెట్ పల్లిలో తమతో కలిసి మున్సిపల్ చైర్మన్ పదవిని సొంతం చేసుకోవడానికి సహకరించే మైనారిటీలకు వైస్ చైర్మన్ ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఇతర ఏ పార్టీ కూడా మైనారిటీలకు వైస్ చర్మన్ పదవి ఇస్తామని చెప్పలేదని అన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన మైనారిటీ కౌన్సిలర్లు టచ్ లో ఉన్నారని తెలిపారు. ధర్మపురి అరవింద్ నేతృత్వంలో తమకు సహకరించే మైనార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు వైస్ చైర్మన్ ఇస్తామని మాకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మెట్ పల్లి ఎన్నికల ఇంచార్జీ అమ్దాపూర్ రాజేష్,పోలీస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**శేష వాహనంపై సంగమేశ్వరుడి ఊరేగింపు**

ఝరాసంగం, వాయిస్ టుడే: శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం స్వామివారు శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి (జూ) వి. శివ రుద్రప్ప, ఆలయ పాలక మండలి చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్ ఘనంగా ప్రారంభించారు.

**కన్నుల పండువగా ఊరేగింపు:**

ఆలయ సంప్రదాయాలను అనుసరిస్తూ, వీరభద్ర దండక పఠనాల నడుమ స్వామివారి శేష వాహన సేవ పురవీధుల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవాయిద్యాల మోతలు, శివనామ స్మరణలతో ఝరాసంగం వీధులు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. స్వామివారి శేష వాహన సేవను దర్శించుకోవడానికి స్థానికులతో పాటు సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, పాలక మండలి సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**